Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 93 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం06-4-2025 పేజీలు :12 వెల : 2/-

## పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోన్న

# తెలంగాణ సర్కార్..




- జూన్ లేదా జూలైలో అమెరికాకు సిఎం రేవంత్
- ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్ రెడ్డి
- దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశనం
- 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు

హైదరాబాద్ : రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రీయల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీమ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే.

జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికి వేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని ముఖ్య మంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. .కంచ గచ్చిబౌలి భూముల కోర్టు కేసులపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ తదుపరి కార్యాచరణపై అధికారులకు సిఎం పలు ఆదేశాలు జారీ చేశారు. ఎఐ వీడియోల సృష్టిపై విచారణకు అదేశించేలా కోర్టును కోరాలని అధికారులను సిఎం ఆదేశించారు. కంచ గచ్చిబౌలిలో 25ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని అధికారులు తెలిపారు. కానీ, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణం వంటి వివాదాలు రాలేదని అన్నారు. ఎఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఎఐ కంటెంట్‌ను పసిగట్టే టెక్నాలజీని, ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్ సమకూర్చుకోవాలని సిఎం అన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సిఎస్, డిజిపి, టిజిఐఐసి ఎండి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం

**-సీఎం చంద్రబాబు**

- పేదరికం పోవాలి.. తలసరి ఆదాయం పెరగాలి
- కొత్త ఆలోచనలతో అభివృద్ధి దిశగా అడుగులు
- అమరావతితోపాటు పోలవరం నిర్మాణం పూర్తి చేస్తాం

రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేశామని, సెకండ్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకప్పుడు జన్మభూమి కార్యక్రమం చేపడితే అందరూ సహకరించారు.. ఇప్పుడు పి4 అనే వినూత్న కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని సీఎం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని ముప్పాళ్లలో నేడు జరిగిన డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు.. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. ఇక, 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని

మిగతా 2లో



## రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

- నేడు భద్రాద్రిలో సీతారాముల కల్యాణం భక్తులకు సకలసౌకర్యాలు
- తొలిసారి సిఎం హోదాలో భద్రాద్రి రానున్న రేవంత్‌రెడ్డి
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న సిఎం

2

## అందరి వాదనలు వింటాం



హైదరాబాద్ : పర్యావరణాన్ని కాపాడటానికి కాంగ్రెస్ పోరాటం చేస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సియూ) భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతో అన్ని అంశాలు చర్చిస్తున్నామని, ఏకపక్షంగా కాకుండా అందరి వాదనలు వింటామని ఆమె తెలిపా రు. కంచ గచ్చిబౌలి భూవివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ కమిటీ సభ్యులు

మిగతా 2లో

## జమిలి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం పెరుగుదల ఉంటుంది: నిర్మలా సీతారామన్



2లో

-వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ

-జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి

## భిక్ష వేస్తే సీఎం సీట్లో కూర్చోను..!

- వచ్చే మూడేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుంది
- ప్రభుత్వాన్ని కూల్చే పిచ్చిపిచ్చి పనులు మేం చేయబోం
- జనరల్ ఎన్నికల్లోనే తేల్చుకుంటాం
- దేశంలో,రాష్ట్రంలో బీజేపీ పని అయిపోయినట్టే
- ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశంలో కెసిఆర్



2



## రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి వక్ఫ్ దగ్గర ఉంది: పురందేశ్వరి

వక్ఫ్ బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందన్న పురందేశ్వరికేవలం వక్ఫ్ బోర్డుకు సంబంధించి మాత్రమే సవరణలు చేశారని వెల్లడివక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారన్న ఏపీ బీజేపీ చీఫ్‌పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్

మిగతా 2లో






సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం. ఆ దివ్యమైన బంధాలు మీ జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ" తెలుగు ప్రజలందరికీ - శ్రీరామనవమి శుభాకాంక్షలు

ఇట్లు జె. భాస్కర్ సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక ఎడిటర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్

# భిక్ష వేస్తే సీఎం సీట్లో కూర్చోను..!

వాడు వీడు భిక్ష వేస్తే తాను సీఎం సీట్లో కూర్చోను. వచ్చే మూడేళ్లూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుంది. ప్రభుత్వాన్ని కూల్చే పిచ్చిపిచ్చి పనులు మేం చేయబోం' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. శనివారం ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మధ్యలో వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినా తాము ఆ పనికి ఒప్పుకోబోమని అన్నారు. అలా మధ్యలో తాము అధికారాన్ని తీసుకోబోమనిఅన్నారు. జనరల్ ఎన్నికల్లోనే తేల్చుకుంటామని మళ్లీ తామే బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. కాగా దేశంలో మూడో సారి ప్రధానిగా అధికారం చేపట్టిన మోడీకి బాగా గర్వం పెరిగిందని కేసీఆర్ అన్నారు. తనకు తానే మేధావిని అని అనుకుంటున్నారని.. చివరకు ఆర్ఎస్ఎస్ కంటే తానే గొప్ప అనే



భావనతో ఉన్నారని కేసీఆర్ చెప్పారు.
ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్ సైతం గుర్తించిందని, ఆయన మీద తీవ్ర వ్యతిరేకతతో ఉన్నదని అన్నారు. ఇటు దేశవ్యాప్తంగానూ మోడీపై వ్యతిరేకత వచ్చిందన్నారు. మోడీ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అయ్యారని చెప్పారు. ఇక దేశంలో,రాష్ట్రంలో బీజేపీ పని అయిపోయినట్లేనని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం - సీఎం చంద్రబాబు

తెలిపారు. అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పాటించమన్నామని, ఇప్పటి పరిస్థితుల నేపథ్యంలో దేశంలో జనాభా పెరగాల్సి అవసరం చాలా ఉందని అన్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు ఇదే సమస్యగా ఉందన్నారు. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండే దేశాల్లో ఉత్పాదకత తగ్గిపోతుంటుందని వివరించారు. జనాభా వృద్ధి చెందడం అత్యంత ముఖ్యమైన అంశం అని స్పష్టం చేశారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి డబ్బులు ఇస్తామన్నారు. అలాగే, రాజధాని అమరావతితో పాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఇక, ప్రజలకు ఇచ్చిన సూపర్-6 హామీలు అమలు చేసి తీరుతామన్నారు. దేశంలో ఇంత ఎక్కువ పెన్షన్ ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ ఒక్కటే.. మరొ రాష్ట్రం లేదు అన్నారు. అలాగే, పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందన్నారు చంద్రబాబు. గత ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించి రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి పోయిందన్నారు.. నాయకుడు విధ్వంసం సృష్టిస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని పేర్కొన్నారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుంటుందన్నారు. అప్పట్లో తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించానని అన్నారు. ఇప్పుడు తెలుగువారు ప్రపంచంలోని ప్రతీ దేశంలో సత్తా చాటుతున్నారు. మట్టిలో మాణిక్యాల్లాంటివారు మన పిల్లలు. బాగా చదివిస్తే ప్రపంచాన్ని ఏలుతారని పేర్కొన్నారు చంద్రబాబు. ఇప్పుడు ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. సంపదను సృష్టించి అందరికీ పంచుతామని అంటూ అట్టడుగున ఉన్న 25 శాతం మంది పేదల కోసమే పీ4 తీసుకువచ్చాం. అని చంద్రబాబు వివరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పాటించమన్నామని, ఇప్పటి పరిస్థితుల నేపథ్యంలో దేశంలో జనాభా పెరగాల్సి అవసరం చాలా ఉందని అన్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు ఇదే సమస్యగా ఉందని తెలిపారు. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండే దేశాల్లో ఉత్పాదకత తగ్గిపోతుంటుందని వివరించారు. జనాభా వృద్ధి చెందడం అత్యంత ముఖ్యమైన అంశం అని స్పష్టం చేశారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. గత ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించి రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి పోయింది. నాయకుడు విధ్వంసం సృష్టిస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోయింది. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుంటుంది. అప్పట్లో నేను ఐటీ రంగాన్ని ప్రోత్సహించాను. ఇప్పుడు తెలుగువారు ప్రపంచంలోని ప్రతీ దేశంలో సత్తా చాటుతున్నారు.

# రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

అయోధ్య త రువాత అంతటి పేరుగాంచిన భద్రాద్రి దివ్య క్షేత్రంలో రాములోరి పెళ్లికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి సందర్భంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి భద్రాచలం పుణ్యక్షేత్రం స ర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అత్యంత వై భవోపేతంగా జరిగే ఈ కల్యాణాన్ని కనులారా తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కా కుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భ క్తకోటి తరలివస్తున్నారు. అభిజిత్ లగ్నంలో క ల్యాణం జరగనుండగా ముందుగా తిరు కల్యాణానికి సంకల్పం పలికి సర్వ విఘ్నాన శాంతికి ఆరాధన చేపట్టనున్నారు. ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిల కళ్యాణ మండపానికి ఉత్సవమూర్తులను తీసుకువస్తారు. అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర, బెల్లాన్ని సీ తారాముల శిరస్సుపై ఉంచే సమయాన్ని శుభ ముహూర్తమని జగత్ కల్యాణ శు భ సన్నివేశం గా కీర్తిస్తారు. ఈసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాముల వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ సి ఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పలువురు ఎంపిలు, ఎంఎల్ఎలు, పలువురు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు ఈ వేడుకలకు హాజరుకానున్నారు. ప్రత్యేకంగా 24 సెక్టార్లు ఏర్పాట్లు చేసి భక్తులకు అసౌకర్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మొ త్తం 31,860 మంది సెక్టార్లో కూర్చొని కళ్యా ణ తిలకించే అవకాశం ఉండగా ఇందులో 16,860మంది టికెట్లను కొనుగోళ్ళు చేసి, మ రో 15 వేల మంది స్టేడియం గ్యాలరీ ద్వారా ఉచితంగా తిలకించే అవకాశం ఉంది. ప్రతి సె క్టార్లో ఎల్ఇడి టివిలు ఏర్పాటు చేశారు. అత్యవసరంగా 20 ద్వారాల నుంచి బయటకు వె ళ్ళేందుకు అవకాశం ఉండగా 9 ద్వారాల నుం చి లోపలికి, మరో నాలుగు ద్వారాల నుంచి బయటకు వెళ్ళేందుకు అవకాశం ఉంది. ఎం డలు, ఉక్కబోతతో భక్తులు ఇబ్బందులు పడకుండా స్టేడియంలో చలువ పందిళ్లు, 50 ట న్నుల ఏసితో పాటు, వంద కూలర్లు, 270 ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. కల్యాణ వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్క గా అలంకరించారు. కల్యాణ మహోత్సవం సం దర్భంగా భక్తుల కోసం 2.50 లక్షల లడ్డూలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. వీటిని 20 ప్రసాద విక్రయ కౌంటర్ల ద్వారా విక్రయించనున్నారు. మిథిలా స్టేడియంలోనే సోమవా రం శ్రీరామ మహాపట్టాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ హాజరయ్యే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ సుమారు 1,800 వేల మందికి పైగా పోలీ సు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధి లో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం శనివారం రాత్రి భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవోపేతంగా సాగింది. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు సాగి న ఎదుర్కోలు వేడుక భక్తులను రంజింపజేసిం ది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వే దపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు. వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠలను వేదపండితులు వివరించారు. చూడచక్కనివా డు, ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరపు పురోహితులు కీర్తించగా.. సీతమ్మ తల్లి తరఫున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు.

# అందరి వాదనలు వింటాం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో శనివారం ఆమె చర్చలు జరిపారు. అనంతరం ఎన్ఎస్యూఐ నాయకులతోనూ ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజ న్ మాట్లాడుతూ గచ్చిబౌలి భూములపై ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఎవరికీ నష్టం జరగకుం డా వివాదం పరిష్కరించాలన్నదే తమ ఆలోచన అని ఆమె తెలిపారు. 'వర్సిటీ విద్యార్థుల లేఖలపై సమాచారం సేకరిస్తామన్నా రు. ప్రతిపక్షాల ఆరోపణలపై వాస్తవాలను ప్రజలకు వివరిస్తామ న్నారు. ఈ భూ వివాదం తీవ్ర వివాదస్పదంగా మారడంతో కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ను రంగంలోకి దించింది.
హైకమాండ్ ఆదేశాలతో శనివారం హైదరాబాద్ వచ్చిన మీనాక్షి నటరాజన్ హెచ్సియూ భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ కమిటీతో పాటు కాంగ్రెస్ అనుబంధ విభాగం ఎన్ఎస్యూఐ ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో గచ్చిబౌలి భూవివాదం గురించి ఆమె సుదీర్ఘంగా చర్చించారు.
నేడు ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలతో మీనాక్షి నటరాజన్ భేటీ కానున్నారు. హెచ్సియూ భూముల వివాదంపై వారితో మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఆ భూముల వ్యవహారంపై వారి దగ్గర సమాచారాన్ని అడిగి తెలుసుకోవడంతో పాటు రానున్న రోజుల్లో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయాలను వారి సూచనలు, సలహాలను ఆమె పరిగణలోకి తీసుకోనున్నారు.

# రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తోంది మోడీ బియ్యమే:బండి సంజయ్

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం మోడీ పంపిస్తున్న బియ్యమేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అయినప్పటికీ సన్న బియ్యం పేరుతో కాంగ్రెస్ తామే సొంతంగా పంపిణీ చేస్తున్నట్లు డ్రామాలాడుతోందని ఆరోపించారు. వడ్ల కొనుగోలు పేరుతో ప్రతి సీజన్కు సగటున రూ.10 వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తోందని అన్నారు. ఈ లెక్కన ఏటా సగటున రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, సమాజ సంస్కర్త స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు. ఈ ఏడాది వానా కాలం సీజన్కు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామని తెలిపారు.

'వడ్లకు కనీస మద్దతు ధర రూ.2,203లు చెల్లిస్తోంది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. ఇవిగాక రవాణా, మిల్లింగ్, డిస్ట్రిబ్యూషన్ ఛార్జీలతో పాటు మిత్తితో సహా వడ్ల పైసలు చెల్లిస్తోందని అన్నారు. ఈ లెక్కన ఒక్క కిలో బియ్యానికి రూ.37 ఖర్చు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. ఇంత ఖర్చు చేసి పేదలకు ఉచితంగా మోదీ ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే కనీసం ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరని బండి సంజయ్ నిలదీశారు. బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద



ప్రధాని ఫోటోలు పెడితే చించి వేయించడం ఎంత వరకు కరెక్ట్? అంటే ప్రశ్నించారు. తక్షణమే రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో పెట్టాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. మోదీ బియ్యం తీసుకుంటున్న పేదల ఇండ్ల వద్దకు వెళ్లి భోజనం చేసి సమస్యలు తెలుసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షులకు ఆయన పిలుపునిచ్చారు

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

భద్రాచలం %-% ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల భద్రాచలం పర్యటన రద్దైంది. రేపు సీతారాముల కళ్యాణం సందర్భంగా ఇవాళ, రేపు పవన్ కళ్యాణ్ భద్రాచలంలో ఉండాలనుకున్నారు. పర్యటనలో భాగంగా ఇవాళ హైదరాబాద్ మాదాపూర్ లోని తన నివాసం నుంచి బయల్దేరి సాయంత్రం గం.5 కి పవన్ భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామివారి కళ్యాణం సందర్భంగా ఉత్సవానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాలన్నది షెడ్యూల్ లోని ప్లాన్. ఇక రేపు సాయంత్రం 5 గంటలకు భద్రాచలం నుంచి తిరుగుపయనమై, రేపు రాత్రి 10 గంటలకు హైదరాబాద్ లోని నివాసానికి చేరుకోవాలని మొదట భావించారు. అయితే, ఈ పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందేమోనని భావించి పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు భావిస్తున్నారు. పర్యటన రద్దుకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగానికి వర్తమానం పంపించారు.

## రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి వక్ఫ్ దగ్గర ఉంది: పురందేశ్వరి

బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ బిల్లు తెచ్చారని సోనియాగాంధీ అన్నారని... ఆ సమయంలో ఆమె రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని చెప్పారు. లోక్ సభలో కూడా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ లేరని ఎద్దేవా చేశారు. 3వ తేదీన లోక్ సభలో, 4వ తేదీన రాజ్యసభలో బిల్లు పాస్ అయిందని చెప్పారు. అల్లాహ్ మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని అన్నారు. కేవలం వక్ఫ్ బోర్డుకు సంబంధించి మాత్రమే సవరణలు చేశారని... మతపరమైన అంశంలో చేయలేదని పురందేశ్వరి చెప్పారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో కేంద్ర ప్రభుత్వం తలదూర్చలేదని అన్నారు. రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి ఉన్నది వక్ఫ్ బోర్డు దగ్గరేనని చెప్పారు. వక్ఫ్ భూములను సరిగ్గా వినియోగిస్తే మైనార్టీల ఇబ్బందులు దూరమవుతాయని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారని చెప్పారు. పీఎంఏవై కింద మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లు కేటాయించిన ఘనత మోదీదని పురందేశ్వరి కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ కులాల యువతీ యువకుల కోసం స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియాలను మోదీ ప్రారంభించారని చెప్పారు. డిక్కీ అనే సంస్థను దళితుల కోసం మోదీ స్టార్ట్ చేశారని తెలిపారు.

## జమిలి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం పెరుగుదల ఉంటుంది:

పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

## వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడే: రాహుల్ గాంధీ



%'వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుంది' అని, 'ముస్ముందు ఇతర మతాలను లక్ష్యం చేసుకోవడానికి ఆనవాయితీ అవుతుంది' అని లోక్సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. వక్ఫ్ బిల్లు ఆమోదం తరువాత కాథలిక్ చర్చి భూమిపైకి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఇప్పుడు దృష్టి మరల్చిందని పేర్కొంటున్న ఒక వ్యాసాన్ని రాహుల్ గాంధీ 'ఎక్స్' పోస్ట్లో పంచుకున్నారు. 'వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను, కానీ అది భవిష్యత్తులో ఇతర మతాలను లక్ష్యం చేసుకోవడానికి ఒక ఆనవాయితీని నెలకొల్పుతుంది' అని రాహుల్ 'ఎక్స్'లో రాశారు. 'ఆర్ఎస్ఎస్ తన దృష్టిని క్రైస్తవులపైకి మళ్లించేందుకు ఎక్కువ కాలం పట్టలేదు' అని ఆయన ఆ వ్యాసాన్ని ప్రస్తావిస్తూ తన పోస్ట్లో రాశారు. 'అటువంటి దాడుల నుంచి మన ప్రజలను రక్షించే ఏకైక కవచం రాజ్యాంగం. దానిని సమర్థించడం మన ఉమ్మడి కర్తవ్యం' అని రాహుల్ పేర్కొన్నారు. భూములపై ఆధిపత్యంలో వక్ఫ్ బోర్డును కాథలిక్ చర్చి దాటిందని పేర్కొంటున్న మరొక వ్యాసాన్ని కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ కూడా పంచుకున్నారు. 'జోస్యం చెప్పిన ప్రకారం మొదట ఒక మతాన్ని లక్ష్యం చేసుకున్నారు, ఇప్పుడు మరొక మతంపైకి దృష్టి మళ్లింది' అని వేణుగోపాల్ ఆరోపించారు.

## మయన్మార్ భూకంప బాధితులకు భారత్ భారీ సాయం



%భారీ భూకంపంతో కుదేలైపోయిన మయన్మార్ భారత ప్రభుత్వం ఉదారంగా పెద్దఎత్తున సాయం అందిస్తోంది. వారం రోజుల్లో ఏకంగా 447 మెట్రిక్ టన్నుల ఆహార పదార్థాలతో పాటు భారీ ఎత్తున రిస్క్యూ టీమ్ లను పంపడంలో ముందు వరుసలో నిలిచింది. మయన్మార్ లో మార్చి 28న భారీగా 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపంతో 3,100 మందికి పైగా మరణించారు. ఇంకా వందలాదిమంది ఆస్పత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. మయన్మార్ లో భారత్ ఆపరేషన్ బ్రహ్మ కింద చేపట్టిన మానవతా సహాయంలో భాగంగా ఆహారం, దుస్తులు, దుప్పట్లు,, మందులు పంపింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు పెద్దసంఖ్యలో రిస్క్యూ టీమ్ లనూ భూకంపం సంభవించిన మర్నాడే.. అన్ని దేశాల కన్నా ముందుగా అందజేసింది. మహన్మార్ దక్షిణ ప్రాంతంలోని తిలానా ఓడరేవుకు భారత నౌకాదళం నౌకద్వారా 442 మెట్రిక్ టన్ను ల ఆహారపదార్థులు చేరుకున్నాయి. అంతకు ముందు విమానంలో మరో ఐదు టన్నుల ఆహార పదార్థాలు పంపారు. విశాఖ పట్నం పోర్ట్ నుంచి ఏప్రిల్ 1న బయలుదేరిన నౌకలో 442 టన్నుల ఆహార పదార్థాలలో 405 టన్నుల బియ్యం, 30 టన్నుల వంట నూనెలు, 5 మెట్రిక్ టన్నుల బిస్కెట్లు, 2 టన్నుల ఇన్ స్టెంట్ నూడుల్స్, ఇతర సహాయ సామగ్రి ఉన్నాయి.

## జగ్జీవన్ రామ్ గారి జీవిత విశేషాలు



సత్యమేవజయతేబితెలంగాణ బాపూజీ ముద్దుపేరు.1908 ఏప్రిల్ 5 న బీహార్ లోని చంద్వా లో జననం.వీరి జయంతిని సమతా దినోత్సవం గా జరుపుకుంటాం.1946 భారత్ తాత్కాలిక ప్రభుత్వం లో మంత్రి గా పని చేశారు! 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా రికార్డు. ఉప ప్రధాని గా సేవలందించారు.వీరు వ్యవసాయ శాఖ మంత్రి గా ఉన్నపుడే హరిత విప్లవం మొదలైంది.1971 లో పాక్ తో యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా పని చేశారు. 1977 ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1935 లో అఖిల భారత అణగారిన వర్గాల కూటమి ఏర్పాటు చేశారు. 1937 లో బీహార్ శాసనసభ కు ఎన్నిక. 1940 దశకంలో సత్యాగ్రహం., క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నారు.రాజ్యాంగ పరిషత్ లో దళితుల హక్కుల కోసం పోరాటం. 1936 లో అఖిల భారత రవి దాస్ సమ్మేళనంలో మతమార్పిడులను తీవ్రంగా వ్యతిరేకించారు. హిందూ సమాజానికి "ఐక్యత., సమీకరణ., పోరాటం" చేయుటకు పిలుపునిచ్చారు.1986 జూలై 6 న మరణించారు.

## బియ్యపు గింజలపై శ్రీరామనామం





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గం రాంరెడ్డి పేట గ్రామానికి చెందిన భక్తురాలు శ్రీరాముడి పై భక్తి భావం చాటుకుంది. శ్రీరామనవమి సందర్భంగా 1500 బాస్మతి బియ్యం గింజలపై రాంరెడ్డి పేట గ్రామానికి చెందిన దుండిగళ్ళ పద్మ సిద్ధిరాములు శ్రీరామ నామాన్ని లిఖించింది. శ్రీరామనవమి పండుగ సందర్భంగా బాస్మతి బియ్యం పై శ్రీరామ నామాన్ని 1500 సార్లు రాయడం జరిగిందని తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరులో పడిన ఇద్దరు యువకులు మృతి.









సత్యమేవ జయతే/హత్నూర:ఈతకు వెళ్లి నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం బోర్పట్ల గ్రామంలో గత మూడు రోజులుగా జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు గ్రామానికి చెందిన డబ్బు చంద్రమౌళి అల్లుడు ప్రేమ్ కుమార్ (36), సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం వీరభద్ర పల్లి గ్రామం కుటుంబ సభ్యులతో జాతరకు వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం శివారులోని భీముని చెరువులో ఈత కొట్టడానికి వెళ్ళాడు. చెరువులో ఈత కొడుతూ కొద్దిసేపటి తర్వాత ఊపిరి ఆడక పోవడంతో నీట మునిగిపోయాడు. వారి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో డప్పు నవీన్ (26) ప్రేమ్ కుమార్ ను కాపాడడానికి నీటిలోకి ఈత కొడుతూ వెళ్ళాడు అతను ఈత కొడుతుండగా నీటిలో ఊపిరి ఆడక నీట మునిగాడు. జరిగిన ఘటన పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ దొరకలేదు. మరుసటి రోజు శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ప్రేమ్ కుమార్, డప్పు నవీన్ మృతదేహాలు వెలికి తీశారు. కుటుంబీకులు డప్పు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సుభాష్ పేర్కొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం రోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు అని ఆయన కొనియాడారు కుల రహిత సమాజం కోసం కొట్లాడిన వీరుడు వారు చేసిన సేవలను మనం ఎప్పుడు మరిచిపోలేనివని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ ఆలీ,రమేష్ చౌహాన్,మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ సర్దార్ నాయక్ ,శంకర్ ముదిరాజ్, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కిషన్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా బాపు జాగ్జీవన్ రామ్ జయంతి



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్లమాచునూర్, సిరిపురం, హత్నూర, తదితర గ్రామాలలో శనివారం ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఎమ్మార్పీఎస్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాపూ జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మల వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ మాట్లాడుతు స్వాతంత్ర సమర యోధుడు సంఘ సంస్కర్త రాజకీయ వేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భాపూజీ గా ప్రసిద్దుడు భారత పార్లమెంట్ లో నలబై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమె కాకుండా ఉపా ప్రధాని గా వ్యవహరించాడన్నారు. 1935లో అంటరానివారాని సమనత్వం కోసం అంకితమైన అల్ ఇండియా క్లస్లీసలిగ్ సంస్థను స్థాపించడంలో అతను కీలక ప్రాత్ర ను పోసించాడు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నిక అయ్యాడు అతర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమని నిర్వహించారన్నారు,ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, ఉప సర్పంచ్ వీరేశం, బుచ్చంద్ర, మాజీ జెడ్పిటిసి ఆశయ్య, సాయికుమార్,రాజు, నాయకులు శంకర్ శ్రీనివాస్ కృష్ణ ముత్యాలు శంకర్ మహేష్ శ్రీనివాస్. గణేష్. నరేష్ పాలుగోన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు జయంతి పూలమాలలు వేసి న స్పీకర్ గడ్డం ప్రసాద్





. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.శనివారం

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బిజెఆర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్ పి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఎస్ సీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు తన సందేశంలో....స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా వారికి నా నివాళులు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను దైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ గారు. బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టిన జగ్జీవన్ రామ్ గారు దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు.

భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు వారి సొంతం. దానితో పాటుగా 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే వారు అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారు. నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ గారు ఆదర్శం.

పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ గారు. భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ గారు ఇందిరాగాంధీ గారి ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం కల్పించారు.

బాబు జగజ్జీవన్ రామ్ గారు సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయి.

అదేవిధంగా మార్చి నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీ లకు 42 శాతం వరకు రిజర్వేషన్లను పెంచాలని, అదేవిధంగా రాష్ట్రంలో %రాజ% ల వర్గీకరణ అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. తద్వారా తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ రెండు నిర్ణయాల ద్వారా సమాజంలో మెజారిటీగా ఉన్న దళితులు, వెనుకబడిన తరగతుల వర్గాల వారు రాజకీయంగా విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతారు. ఈ రెండు బిల్లులు నేను సభాపతిగా ఉండగా జరగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

బాబు జగజ్జీవన్ రామ్ గారి ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి జగదీష్ బక్క యాదగిరి మలేష్ ఆనంద్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన ఘనంగా వేడుకలు



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల్లో వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారు మరియు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పీటీసీలు అన్ని గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## తాండూర్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ భవనానికి 10 లక్షల నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని తాండూర్ లోని క్యాంపు కార్యాలయంలో అలాగే రైల్వే స్టేషన్ పరిసరాల్లోని జగ్జీవన్ రామ్ భవన్లో ఆయన చిత్రపటానికి ప్రజా సంఘాల నేతలు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన పట్నం మహేందర్ రెడ్డి తాండూర్ పట్టణం లోని బాబు జగ్జీవన్ రామ్ భవనానికి దశలవారీగా అభివృద్ధికి నిధులు అందిస్తాం అన్నారు జగ్జీవన్ రామ్ ఒక వ్యక్తి కాదు సామాజిక శక్తి
జగ్జీవన్ రామ్ బాటలో నడిచి సామాజిక న్యాయాన్ని సాధిద్దాం అన్నారు.
ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర టిపిసిసి ప్రచార సమన్వయకర్త సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు గారు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పరిమళ రవీందర్, అబ్దుల్ కవి, ఎమ్మార్పీఎస్ నేతలు ఆనంద్, అంజిలప్ప, ఆశప్ప, సిఐటియు నాయకుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్, యువ నాయకులు కేశవులు,బిర్కెట్ రఘు,భగవాన్, శివానంద్ మడపతి, లేబర్ సెల్ తాండూర్ కన్వీనర్ అయూబ్ ఖాన్,మరియు తదితరులు పాల్గొన్నారు...

# పేదోళ్ల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సత్యమేవ జయతే:మెదక్పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
శనివారం మెదక్ మండలం పాతూరు గ్రామంలో రేషన్ షాపులో రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు.మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపుల ద్వారా 2,13,828 రేషన్ కార్డ్ దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం 4430.496 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా ఆరు లక్షల 96 వేల 43 మంది సభ్యులకు
సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరనుందని తెలిపారు.జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా



అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్

### -మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్

### -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జయంతి ఉత్సవాలు

సత్యమేవ జయతే:మెదక్భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని నేతలు కొనియాడారుని ఆయన గుర్తుచేశారు. భారతదేశానికి బాబూ



జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, రాగి అశోక్, గోదల సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయర రవి, దేవుల, రమేశ్, నాగరాజు, ప్రవీణ్, ఎస్.డి. క్రిష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రూ.9కే చీర అంటూ మోసం చేసిన జేఎల్ఎం షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి.

### ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై. గీత....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ లోమహిళలకు రూ.9కే చీర ఇస్తామని మోసం చేసిన జేఎల్ఎం షాపింగ్ మాల్ పైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై. గీత అన్నారు. జేఎల్ఎం షాపింగ్ మాల్ వారు రూ.9 కే చీర ఇస్తామని మోసం చేశారంటూ వికారాబాద్ పోలీస్ స్టేషన్లో మహిళలతో కలిసి వై.గీతఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వై.గీత మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆఫర్ ప్రకటించి మహిళలందరికీ రూ
9కే చీర ఇస్తామని విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేసి ప్రారంభోత్సవానికి పాల్గొనాలని మహిళలు అందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు.జేఎల్ఎం ఆహ్వానానికి స్పందించి వచ్చిన మహిళలకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు ఎండలో నిలబెట్టి కనీస సౌకర్యాలు వాళ్లకు కల్పించకుండా త్రాగునీరు ,టెంటు ఏర్పాటు కూడా చేయకుండా షాపింగ్ మాల్ ఓపెనింగ్ చేసుకొని నామమాత్రంగా కొంతమందికి మాత్రమే ఐదు పది నిమిషాలు 9 రూపాయల చీరలు అందించి ఉత్సవానికి వచ్చిన వారందరినీ చీరలు లేవు వెళ్లిపోండి అంటూ అవమాన పరిచారన్నారు.చీరలు ఇవ్వకుండా చేతులెత్తేసిన షాపింగ్ మాల్ యాజమాన్యం తో అనేకమంది మహిళలు మానసికంగా ఇబ్బంది పడడమే కాకుండా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం జరిగిందని, ఇవేమీ పట్టకుండా కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఆఫర్ పేరుతో ఒకరోజు మొత్తం చీరలు ఇస్తామని చెప్పి మాట మార్చిన జేఎల్ఎం షాపింగ్ మాల్ యాజమాన్యం పైన




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో యాజమాన్యం పైన చర్యల కొరకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఎంతో మంది మహిళలు వారి పనులను వదులు కొని వచ్చారని,ఎక్కువ మంది మహిళలు పేదవారు రూ.9 కే చీర అనడంతో కూలీ పనులు వదులుకొని వచ్చారని వారికి చీరలు ఇవ్వకుండా మోసం చేసిన జే ఎల్ ఎం షాపింగ్ మాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదని అన్నారు.

### వికారాబాద్ పట్టణంలో జేఎల్ఎం షాపింగ్ మాల్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్ ని సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సందర్శించారు
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ బాటలో నడవాలి మాజీ ఎమ్మెల్యే



మెతుకు ఆనంద్.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానజగ్జీవన్‌రామ్‌త్వం కోసం మరియు సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ గారి జయంతి సందర్భంగా.... ఈరోజు వికారాబాద్ పట్టణంలోని బిబిజెఆర్ చౌరస్తా లో గల బాబు జగ్జీవన్‌రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ బీజేపీ నాయకుడు




సత్యమేవ జయతే – ఛత్తీస్‌గఢ్ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరంగడ్ గ్రామానికి చెందిన మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడ్డ ములుగు జిల్లా వెంకటాపురం మండల బీజేపీ అధ్యక్షుడు రామెల్ల శేఖర్
మిరపకాయల కోయడానికి కూలి పని కోసం కుటుంబ సభ్యులతో కలిసి వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి వచ్చిన మైనర్ బాలిక
నిత్యావసర సరుకుల కోసం బెస్తగూడెం గ్రామానికి వెళ్తున్న బాలికను మార్గ మధ్యలో కాపుకాసి, బండిపై ఎక్కించుకొని బలవంతంగా అడవి ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డ బీజేపీ నాయకుడు
కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీజేపీ నాయకుడిపై పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన వెంకటాపురం పోలీసులు.

### జాంబపురంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



చించల్ పేట నరేందర్... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల గిరిగెట్ పల్లి 11 వార్డ్ జంబా పూర్ తండా లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఆదేశాల మేరకు ఈ రోజు వికారాబాద్ మున్సిపల్ లోని జాంబాపూర్ గ్రామంలో చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకులు.నరేందర్ . మాట్లాడుతూ...మాలాంటి పేద కుటుంబాలకు కడుపునిండా తినే సన్నబియ్యం ఇస్తునందుకు సీఎం సారుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాంఅని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో , రాములు, బాబు నాయక్,బల్ సింగ్, లక్ష్మణ్ సింగ్, బోవైయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

# బర్తడే వేడుకల్లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





సత్యమేవ జయతే/నర్సాపూర్

కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సునీత రెడ్డి బర్త్ డే వేడుకలను కార్యకర్తల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ప్రజాసేవలోనే ఉంటానని పేర్కొన్నారు. బర్త్డే సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి బర్త్డే విషెస్ చెప్పారు.

# 1లక్ష కిమి మా భూమి రథయాత్ర" కరపత్రం ఆవిష్కరణ

సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల హక్కులు మరియు రాజ్యాధికారం కోసం బిసి ఎస్సీ ఎస్టీ - %జీరాజ ఽ% ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా తలపెట్టిన " 1 లక్ష కిమి ల మా భూమి రథయాత్ర" యొక్క కరపత్రాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు యుగయుగాలుగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా వీరిదే అయినప్పటికీ, పాలన మరియు అభివృద్ధిలో వారికి తగిన ప్రాధాన్యత లభించడం లేదని వారు విమర్శించారు. ఈ పరిస్థితులను మార్చడానికి, రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించడానికి, రాబోయే రోజుల్లో రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

"పూలే, అంబేద్కర్ కాన్షీరాం" స్ఫూర్తితో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరారు. ఏప్రిల్ 14, 2025 ఆదిలాబాద్ నుండి ప్రారంభం కానున్న "1లక్ష కిమి ల మా భూమి రథయాత్ర" తెలంగాణ వ్యాప్తంగా ఒక లక్ష కిలోమీటర్లు సాగుతుందని, ఈ యాత్ర ద్వారా మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల సామాజిక, రాజకీయ జీవితాలలో పెను మార్పులు వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




అన్ని పార్టీలలోని అగ్రకుల నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పుడు, అదే తెలంగాణలో అణగారిన వర్గాలన్నీ ఒక్కటై తమ రాజ్యాన్ని ఎందుకు నిర్మించుకోకూడదని వారు ప్రశ్నించారు. తమ హక్కులు మరియు అధికారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీలందరూ ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని, ఈ రథయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ కి చెందిన పలువురు జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.పాల్గొన్నవారువిడపల్లి బాబు జిల్లా కో కన్వీనర్ ఉల్లెందుల అరుణ్ కో కన్వీనర్ భీమ్ కీర్తన మహారాణి కట్టూరి లావణ్య మహారాణి కొమ్ము విక్రం భీమ్ ప్రకాష్ కురుమ సురేష్ కుదుకం మధు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాది కొత్తగూడెం జిల్లాలో 86మంది మావోయిస్టు లొంగుబాటు.



సత్య మేవ జయతే తెలంగాణ

భద్రాది కొత్తగూడెం జిల్లాలో

అందరూ జన జీవన స్రవంతిలో కలిసిపోండి. పోలీస్ సూచన

భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు శనివారం లొంగిపోయారు

లొంగిపోయిన మావోయిస్టు లు బీజాపూర్ జిల్లా, సుక్మ జిల్లా సభ్యులుగా తెలిసింది, మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు ఆపాలని పోలీసు లు నిర్ణయించారు.. ఆది వాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకిగా మారారు. దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టుల్లో 20 మంది మహిళలు, 66 మంది, పురుషులు ఉన్నారు.బిలి

గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావో యిస్టులు అరెస్ట్ అయ్యారు. 203 మంది లొంగిపోయా రు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 25 వేల రూపాయల చెక్కును ఐజి అందజేశారు

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, పలు వురు పోలీస్ అధికారులు ఉన్నారు. అజ్ఞాతాన్ని వీడండి. జనజీవన స్రవంతిలో కలవండి. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు

## రూ. 6వేల కోసమే దారుణం..- తీసుకున్న అప్పు ఇవ్వలేదని కక్ష- చంపేసి ఒంటిపై సొత్తు లాక్కునేందుకు ప్లాన్
## - ప్రియుడుతో కలిసి హత్యకు పథకం వేసిన మహిళ
## - మహిళ మర్డర్ మిస్టరీని చేధించిన పోలీసులు
## - కేసు వివరాలను వెల్లడించిన జిల్లా నారాయణ రెడ్డి.




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.తాండూర్ మహిళా హత్య కేసులో పోలీస్ లు కేసును సేదించారు వికారాబాద్ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మీడియా సమావేశం లో వెల్లడించారు 6000 కోసమే మహిళా హత్య చేసినట్లు వారు ఒప్పుకోనారు పోలీస్ లు కేసు నమోదు చేశారు అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు

## అఘోరీ చెర నుంచి బయటపడ్డ మంగళగిరి అమ్మాయి శ్రీవర్షిణి.




సత్య మేవ జయతే తెలంగాణవివాదాస్పద లేడీ అఘోరీ చెర నుంచి మంగళగిరి అమ్మాయి శ్రీ వర్షిణిని గుజరాత్ పోలీసులు విడిపించారు. గత నెలలో మంగళగిరిలో శ్రీ వర్షిణీ తల్లిదండ్రుల ఇంట్లో బస చేసిన అఘోరీ మాయమాటలు చెప్పి శ్రీ వర్షిణిని లోబరుచుకుంది. గత నెల రోజులుగా శ్రీవర్షిణి అఘోరీతో కలిసి ఉంటుంది. తమ కూతురికి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లిందని శ్రీవర్షిణి తల్లిదండ్రులు మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. తొలుత శ్రీవర్షిణి మేజర్ అని బుకాయించిన అఘోరీ శుక్రవారం గుజరాత్ పోలీసులకు చిక్కులు చూపే ప్రయత్నం చేసింది. గుజరాత్ పోలీసులు తమ స్టైల్ లో మర్యాదలు చేయడంతో అఘోరీ లొంగిపోయింది. శ్రీవర్షిణి కుటుంబ సభ్యులు గుజరాత్ కు వెళ్లి ఆమెను విడిపించారు.

## పత్రికా ప్రకటన రాయదుర్గంలో గుట్టు చప్పుడు కాకుండా ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలను కదిలించి అపచారానికి పాల్పడిన అధికారులు,



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్: ప్రజాప్రతినిధులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు మరియు,జిల్లా ఎస్పీ జగదీష్ సార్ గారి దృష్టికి తీసుకెళ్లిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి,రాయలసీమ జోనల్ ఇంచార్జి చిందనూరు నాగరాజు.

అనంతపురం జిల్లాలో నేడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ జగదీష్ సార్ గారికి స్థానిక బీఎస్పీ నాయకులతో కలసి వినతి పత్రం అందించారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన రాయదుర్గం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘోర అపచారానికి పాల్పడిన ఆలయ ఈఓ నరసింహారెడ్డి, ఆ సమయంలో అక్కడ పాల్గొని విగ్రహాలను కదిలించిన టిడిపి నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో లక్షల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని పేర్కొన్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు విడుదల చేయమని కోరినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకునేల చూడాలని ఎస్పీ ని కోరారు. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సార్ గారికి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘటన పై కఠిన చర్యలు తీసుకొనెలా చూడాలని కోరామన్నారు. ఎలా చూడాలని సైతం ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మరియు దేవాదాయ శాఖ మంత్రివర్యులుకు, ఎండోమెంట్ కమిషనర్ కు, టీటీడీ చైర్మన్ కు లేఖను సైతం లేఖలు పంపినట్లు జిల్లా ఎస్పీ తో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జిల్లా సెక్రెటరీ కుల్లాయప్ప మహిళా నాయకురాలు రత్నమ్మ పాల్గొనడం జరిగింది.

## పిఆర్టియు రాష్ట అధ్యక్షుడి కామారెడ్డి జిల్లా పర్యటన



సత్యమేవజయతేబినారాయణఖేడ్కామారెడ్డి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో హాజరైన పిఆర్టియు నాయకులు శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ గుండు లక్ష్మణ్ , రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పులగం దామోదర్ రెడ్డి దృశ్యం ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల అధ్యక్షులు శేరికార్ రమేష్ మరియు వివిధ జిల్లాల పిఆర్టియు టిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందు రావాలి



సత్య మేవ జయతే మనూర్ మనూర్ మండల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన నారాయఖేడ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చారి మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు సుభాష్ రావు మనూర్ ఎంపీటీసీ లా ఫోరమ్ అధ్యక్షులు రవీందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ"జై బాబు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాక సమావేశం నిర్వహించబడింది

రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కు అలాంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా %ఞూఞఞఱ% పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నామని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం యొక్క విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమం లో ఎంపిటిసి లు మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకు సర్పంచులు రాజు కుమార్ సుకుమార్ బాభల్గీ సీనియర్ నాయకులు భూమయ్య సుకుమార్ యాకుబ్ విట్టల్ రాములు గోపాల్ రానపూర్ చెంద్రయ్య నర్సిములు పుల్కుర్తి జైరాజ్ దోశపల్లి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి మనూరు మండల కేంద్రం లో బాబు జగ్జీవన్ జయంతి విజయవంతం బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు రాఘవ చారి సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు



మనూరు మండల్ మాజీ ఎంపీటీసీల పోరంవీందర్ మాట్లాడుతూబాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ నాయకుడు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ బాబూజీ అని కూడా పిలుస్తారు భారత రాజకీయాల్లో ప్రముఖ దళిత నాయకుడు ఆయన ఏప్రిల్ 6 1908 బీహార్ రాష్ట్రంలో చంద్వలో జన్మించారు స్వాతంత్ర భారతదేశంలో తొలి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు ఆయన 1971లో జరిగిన భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు జాగ్ జీవన్ రామ్ 1977 నుండి 1979 భారత దేశ ఉప ప్రధానిగా పనిచేశారు సామాజిక న్యాయం దళితుల హక్కుల కోసం ఆయన ఆయన సుదీర్ఘకాలం అవిశ్రాంతంగా పోరాడారు భారత రాజకీయాల్లో ఆయన సుదీర్ఘకాలంగా పనిచేసిన పార్లమెంటు సభ్యుల్లో ఒక్కరు ఆయన అంటరానితనం కులవివక్షత కొరకు వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాలు చిరస్థాయిగా నిలిచిపోయారు ఈ కార్యక్రమం లో సుకుమార్ బాభల్గీ నర్సింలు పుల్కుర్తి దోశపల్లి జైరాజ్ సుకుమార్ యాకుబ్ నగేష్ భూమయ్య విట్టల్ రాజకుమార్ గోపాల్ రమేష్ ఖాదిర్ పుల్కుర్తి సంజీవ్ చెంద్రయ్య తది తరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్ టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే






సత్య మేవ జయతే నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన్ టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్,పండరి, స్కూల్ కరస్పాండెంట్ సురేష్ గౌడ్, డైరెక్టర్లు రవి, రాము, నహీం,స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథం,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్దు, సురేష్, చైర్మన్ నరసింహారెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్,నాయకులు దస్తగిరి, సలీం, శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

## 15 లక్షల రూపాయల చెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సత్యమేవ జయతే- కొండాపూర్ శనివారం కొండాపూర్ మండలానికి సంబంధించి సీఎంఆర్ చెక్కులను స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సుమారు మండలానికి సంబంధించి 15 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల అధ్యక్షుడు విటల్, మరియు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పసిడి ప్రియులకు అలర్ట్.. హైదరాబాద్, విజయవాడలో బంగారం తులం రేటు ఎంత ఉందంటే..

మార్కెట్‌లో పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ అన్ని అతలాకుతలమవుతున్నాయి..మార్కెట్‌లో పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ అన్ని అతలాకుతలమవుతున్నాయి.. స్టాక్ మార్కెటట్ లు భారీగా పతనమయ్యాయి.. ఒక్కరోజులోనే బంగారం ధర భారీగా తగ్గింది. అయితే, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. 06 ఏప్రిల్ 2025 ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.83,100, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.94,000 లుగా ఉంది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలాఉన్నాయో తెలుసుకోండి..

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,100, 24 క్యారెట్ల ధర రూ.90,660 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,100, 24 క్యారెట్ల ధర రూ.90,660గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,250, 24 క్యారెట్ల ధర రూ.90,810 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.83,100, 24 క్యారెట్ల ధర రూ.90,660 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,100, 24 క్యారెట్ల రేటు రూ.90,660 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.83,100, 24 క్యారెట్ల ధర రూ.90,660 గా ఉంది.

# విజ్ఞాన్ టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న






సత్య మేవ జయతే నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన్ టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్,పండరి, స్కూల్ కరస్పాండెంట్ సురేష్ గౌడ్, డైరెక్టర్లు రవి, రాము, నహీం,స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథం,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్దు, సురేష్, చైర్మన్ నరసింహారెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్,నాయకులు దస్తగిరి, సలీం, శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు వేగవంతం

## ఇందుకోసం అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఇంజనీర్ల నియామకం



సత్యమేవ జయతే-హైదరాబాద్‌రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలో తొలి విడతలో ప్రభుత్వం 72వేల మంది లబ్ధిదారు లకు ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. వారి లో 12వేల మంది లబ్ధిదా రులు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు.
అందులో 500 మంది బేస్మెంట్ స్థాయి వరకు నులు పూర్తి చేశారు. అయితే, బేస్మెంట్ స్థాయి ముగిసిన వెంటనే తొలి విడతలో రూ.లక్ష నగదును లబ్ధిదారుల అకౌంట్లలో వేస్తామని ప్రభుత్వం చెప్పింది.తొలి దశలో నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావాలంటే అసిస్టెంట్ ఇంజనీర్లు తనిఖీ చేసి బేస్మెంట్ పూర్తయిందని సర్టిఫై చేయాల్సి ఉంటుంది. దీంతో తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల తనిఖీ బాధ్యతను ప్రభు త్వం ప్రైవేట్ ఇంజనీర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం 125 మంది ఇంజనీర్లు సహా కొత్తగా ఔట్ సోర్సింగ్ పద్ధతి లో ఇంజనీర్లును తీసుకొని ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తొలుత 390 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియ మించుకునేందుకు మేన్ పవర్ సప్లయర్స్ కు ప్రభు త్వం బాధ్యత అప్పగించిం ది. అందుకు నోటిఫికేషన్ సైతం జారీ అయింది. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది.
ఎంపికైన వారు గృహ నిర్మాణ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో పనిచే యాల్సి ఉంటుంది. తొలుత వీరితో ఒక సంవత్సరం ఒప్పందం చేసుకుంటారు. వీరికి నెలకు రూ.3,800 చొప్పున చెల్లించనున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉన్నవారితోపాటు కొత్తగా విధుల్లో చేరేవారితో తనిఖీల ప్రక్రియను వేగంగా పూర్తి చేయించి లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం దశల వారీగా డబ్బులు జమ చేయనుంది.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రాం 118 వ జయంతి వేడుకలు





సత్యమేవ జయతే -అదిలాబాద్ డా,, బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయం లో , స్టాచు, ఎస్ టి యు భవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, శాసన సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సంఘా నాయకులు,తదితరులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, శాసన సభ్యులు పాయల్ శంకర్ లు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడి నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

బాబు జగ్జీవన్ రామ్ (1908-1986) బీహార్ కు చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు , రాజకీయ నాయకుడు. ఆయన దళిత సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడు , భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు.

ప్రారంభ జీవితం విద్య

జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని అర్రా జిల్లాలోని చాంద్వా గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి శోభి రామ్ ఒక రైతు. జగ్జీవన్ రామ్ ప్రారంభ విద్య ఆయన గ్రామంలోనే జరిగింది, తరువాత ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివారు.

జగ్జీవన్ రామ్ 1928లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు బ్రిటిష్ అధికారులచే జైలు పాలయ్యారు.

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభలో సభ్యుడయ్యారు. తరువాత ఆయన లోక్‌సభ (భారత పార్లమెంటు దిగువ సభ) సభ్యుడిగా పనిచేశారు మరియు కార్మిక, వ్యవసాయం మరియు రక్షణతో సహా వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు.

పనిచేసిన కీలక పదవులు:1.
కార్మిక మంత్రి (1946-1952)

2. వ్యవసాయ మంత్రి (1952-1956)
3. రవాణా మరియు సమాచార మంత్రి (1956-1957)
4. రక్షణ మంత్రి (1970-1974, 1977-1979)
5. భారత ఉప ప్రధాన మంత్రి(1979)

వారసత్వం. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం సమానత్వం యొక్క విజేత. దళిత సమాజం , ఇతర అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. భారతదేశ సార్వభౌమాధికారం , భద్రతకు ఆయన బలమైన న్యాయవాది కూడా.

జగ్జీవన్ రామ్ జూలై 6, 1986న మరణించారు, కానీ ఆయన వారసత్వం భారతీయుల తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది.

ఈ కార్యక్రమంలో %తీఎశీ% వినోద్ కుమార్, %ంఎ% కార్పోరేషన్ శాఖ అధికారులు సునీత, మనోహర్, సంఘ నాయకులు మల్యాల భాస్కర్, సాయి,మనోజ్, మల్లేష్, అల్లూరి భూమన్న, సాంఘ నాయకులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## సమానత్వం, సామాజిక న్యాయం కోసం పనిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

-సంగారెడ్డి లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు.



సత్యమేవ జయతే- సంగారెడ్డి

సమానత్వం సామర్థ్య న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ,సైన్సు టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . శనివారం ఆర్ %డ% బి కార్యాలయ సమీపంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ. జయంతి వేడుకలకు హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , అధికారులు వివిధసంఘాల ప్రతినిధులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడిగా, మాత్రమే కాకుండా స్వాతంత్రానంతరం భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడు అన్నారు . అత్యధిక కాలం భారత క్యాబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందన్నారు. భారత ఉప ప్రధానమంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రి, రక్షణ మంత్రిగా, రైల్వే మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన మహనీయుడు అని అన్నారు. అలాంటి మహనీయుని సేవలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు గుర్తుకు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా భారత దేశ చరిత్రలో బాబు జగ్జీవన్ రామ్ స్థానం చిరస్థాయిగా నిలిచింది అన్నారు.

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ డా " బాబు జగ్జీవన్ రామ్ ఈ పదవి లో కొనసాగిన ఆ పదవికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి అన్నారు. ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో భారత దేశంలో హరిత విప్లవం కొనసాగించాలన్నారు. శాఖ మంత్రిగా ఇండోపాక్ యుద్ధం లో భారత గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు రైల్వే శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి రైల్వేలను లాభాల పట్టించారు. ఆధునిక భారత నిర్మాణం ఆయన పాత్ర మరువలింగం సుదీర్ఘకాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసే ఆయన బాధ్యతలు చేపట్టిన పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు అన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆదర్శాలను ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు .

ఈ సందర్భముగా సంగారెడ్డి , కల్వకుంట రోడ్డు లో ఏర్పాటుచేసిన డా " బాబు జగ్జీవన్ రామ్ జయంతి సభలో టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడారు . బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నదని, కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు.యువత ఆయన జీవితం నుండి ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నిర్వహించిన జయంతి కార్యక్రమంలో వక్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య , జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి , వివిధ శాఖల అధికారులు, బహుజన సంఘాల ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుటుంబ సమేతంగా భద్రాచలానికి సీఎం రేవంత్ రెడ్డి..



సత్యమేవ జయతే- హైదరాబాద్‌రాములవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులు...స్వామి వారి కళ్యాణం అనంతరం.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రేషన్ కార్డు దారులకు ఇస్తున్న సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి.

## అలహాబాద్ హైకోర్టు జడ్జిగా ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ.



సత్యమేవ జయతే- అలహాబాద్ నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఈరోజు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారం జరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయనను ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి న్యాయ విధులను అప్పగించలేదు. ప్రస్తుత అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలో ఉన్నారు.

# శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు





శ్రీరామనవమి మరియు హనుమాన్ సత్యమేవ జయతే- గజ్వేల్

శ్రీరామనవమి హనుమాన్ జయంతి పర్వదిన పండుగల సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఆధ్వర్యంలో పిఎస్ఆర్ గార్డెన్ లో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జాతి మతం కులం వర్గం అనే భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు వారిపై ఒక నిఘా పెట్టాలని సూచించారు, శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.యువత మంచి మంచి ఆలోచనలు సూచించారు. ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు.

ఈ సమావేశంలో గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసయ్య, మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు వివిధ మతాలకు చెందిన పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులిక బహిరంగం



**-న్యాయస్థానం వెబ్‌సైట్‌లో త్వరలో వివరాల వెల్లడి**

**-సీజేఐ ఆస్తుల వివరాలూ అందుబాటులోకి**

**-సర్వోన్నత న్యాయస్థానం తీర్మానం**

సత్యమేవ జయతే-ఢిల్లీన్యాయవ్యవస్థపై విశ్వాసం, పారదర్శకతను పెంచేందుకు సర్వోన్నత న్యాయస్థానంలోని న్యాయమూర్తులందరూ కలిసి కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ఆస్తుల వివరాలను బహిరంగపరిచేందుకు అంగీకరించారు. ఈ నెల ఒకటో తేదీన జరిగిన పూర్తిస్థాయి న్యాయస్థానం (ఫుల్ కోర్టు) సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఇది భవిష్యత్తులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించేవారికీ వర్తించనుంది. విధి విధానాలు ఖరారైన తర్వాత ఆస్తుల వివరాల డిక్లరేషన్లు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కానున్నాయి. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ఆస్తుల వివరాలు కూడాకూడా వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో ఇటీవల భారీ మొత్తంలో నగదు లభ్యమైందన్న ఆరోపణలు న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమానాలు రేకిన నేపథ్యంలో న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రస్తుత సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరూ తమ ఆస్తుల వివరాలు ఇప్పటికే ప్రకటించారు. అయితే వాటిని బహిరంగపరచలేదు.

## మహిళా అదృశ్యం



సత్యమేవ జయతే -సంగారెడ్డి సంగారెడ్డి పట్టణం భగత్ సింగ్ నగర్ కు చెందిన కమ్మరి నారాయణ సతీమణి అయిన సుగుణమ్మ వయసు 40 సంవత్సరాలు తన భర్తతో సంసార విషయంలో కొట్లాడి ఇంట్లో నుండి తేదీ 31- 3- 25 నాడు ఉదయం 10 గంటలకు వెళ్ళినది. కమ్మరి నారాయణ తన భార్య అయిన సుగుణమ్మ గురించి వివిధ చోట్ల వెతికి తన వద్ద ఉన్న ఫోన్ నెంబర్ 7660829904 కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో తన బంధువులకు మరియు ఇతరులకు తన భార్య గురించి అడిగి తెలుసుకుని ఎక్కడ జాడతెలియకపోవడంతో శనివారం నాడు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు

## -తొర్రూరు మండలంలో కూలి మహిళకు షాక్

రెండు తులాల బంగారు గొలుసు దోచిన దుండగులు

ఎకూలికి వెళ్లిన మహిళకు మోసం %-% బండి మీద తీసుకెళ్లి గొలుసు గుంజిన ఘటన



సత్యమేవజయ-తేమహబూబాబాద్-శివనగర్ కాలనీకి చెందిన కొమరమ్మకు కూలి పేరుతో మోసం దుండగులు హీరో బండి మీద పరార్!

మహిళను లోపలికి తీసుకెళ్లి బంగారు గొలుసు అపహరణ

58 ఏళ్ల మహిళకు కూలి పనిలో చేదు అనుభవం...

## సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఒక వరం

-సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి



సత్యమేవ జయతే -సంగారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన సంగారెడ్డి పట్టణం సంగారెడ్డి మండలం కందిమండలం కొండాపూర్ మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు...

మొత్తం 110 చెక్కుల గాను రూ.3060000 రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే అభినందనలకు పంపిణీ చేశారు..

కంది మండలం 22 చెక్కులు రూ. 568500

కొండాపూర్ మండలం 42 చెక్కులు రూ. 1242500

సంగారెడ్డి మండలం 13 చెక్కులు రూ. 284000

సంగారెడ్డి టౌన్ 27 చెక్కులు రూ. 192500

మొత్తం 110 చెక్కులకు గాను రూ.3060000/- రూపాయలు

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే అన్నారు...

మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి సీఎంఆర్ఎఫ్ పత్రాలు అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు...

కాంగ్రెస్ పాలన పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని , ఇప్పుడు ప్రజలకు బిఆర్ఎస్ పాలన గుర్తు కోరుతుందని గుర్తు చేశారు...

కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి, విఠల్, కంది మండల కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు...

## ఎడిటోరియల్

# కొత్త వక్ఫ్ బిల్లు సమస్యలు తెస్తుందా?

చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయకపోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు తులనాత్మక విధానాన్ని అనుసరించక తప్పదు. విభజన ఎజెండాకు బదులు ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించాలి. శాసనసభ యాధృచ్ఛికంగా ఒక సమయంలో ఒకవైపు మరోసందర్భంలో మరోవైపు లోలకాన్ని కదిలించలేదు. అటువంటి విధానం ముఖ్యంగా అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మంచిది కాదు. అయితే దురదృష్టవశాత్తు ఇలాంటి పరిణామాలే దేశంలో తరచుగా జరుగుతుంటాయి. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందింది.రాజ్యసభలో గురువారం అర్ధరాత్రి దాటే వరకు విస్తృత చర్చ జరిగింది.బిల్లుకు అనుకూలంగా 129 మంది. వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. అయితే ఈ కొత్త బిల్లు కొత్తగా సమస్యలను సృష్టిస్తుందా లేక పరిష్కరిస్తుందా? అన్నదే చర్చ. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించి మొట్టమొదటి సమగ్రమైన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడింది. ఈ ఆస్తుల నిర్వహణ విషయంలో లౌకిక రాజ్యం పాత్ర పరిమితం.అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించి పోయి పాక్షిక న్యాయ అధికారాల అంటే ఒక విధంగా న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదుదారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంటోంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు, ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగిస్తోంది.తప్పనిసరిగా దీన్ని మార్చవలసిన అవసరం ఉంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఈ వెసులుబాటుకు వ్యతిరేకంగా ఎవరైనా తమ వ్యాజ్యాలను 90 రోజుల్లో హైకోర్టుకు దాఖలు చేయవలసి ఉంటుంది. ఇది స్వాగతించదగిన పరిణామం. ఈ పొరపాట్లను సవరించడం, అనేక సమస్యలను పరిష్కరించడం అనే ముసుగులో ఎన్‌డిఎ ప్రభుత్వం ఇంతవరకు పరిష్కరించిన చట్టపరమైన నిబంధనలను, రాజ్యాంగాన్ని విస్మరించి వక్ఫ్ సవరణ బిల్లు 2025ను తెరపైకి తీసుకు వచ్చింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు.ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా విశేషమైన మనవిపై సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. అలాగే దీని స్వరూపాన్ని పరిశీలిస్తే ఈ సవరణ బిల్లు రాజ్యాంగం లోని ఆర్టికల్ 26(సి), (డి)ని ఉల్లంఘించింది. ఫలితంగా ప్రతి మతాధిపత్య సంస్థ చర, స్థిర ఆస్తులను తమ స్వంతమని స్వాధీనం చేసుకోవచ్చు. చట్టప్రకారం వాటిని అజమాయిషీ చేయవచ్చు. దీనివల్ల దేశంలో మతపరమైన మైనారిటీల నిర్వహించడంలో అవాంఛనీయ ప్రమేయానికి వీలవుతుంది. వక్ఫ్ ఆస్తిని దానం చేయడంలో హక్కు పరిమితమవుతుంది. ఐదేళ్ల పాటు ఇస్లాం ఆచరించే వ్యక్తులు తమ ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలనుకుంటే హక్కులు పరిమితం అవుతాయి. దీనివల్ల ట్రిబ్యునల్‌కు బదులు వక్ఫ్‌ఆస్తి స్వభావాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వ అధికారికి దక్కుతుంది. పౌర చట్టం ప్రకారం ఈ వివాదాల పరిష్కారం కావాలే తప్ప అధికార యంత్రాంగ చట్టం ప్రకారం సాధ్యం కాదు.ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. కొత్త బిల్లు వల్ల ముస్లిం వక్ఫ్ ఆస్తులపై కూడా వివాదాలు పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రార్థనా స్థలాల చట్టం 1991 ని కూడా ధిక్కరించి వ్యాజ్యాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వక్ఫ్ సవరణ బిల్లు అమలులోకి వస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో అన్న న్యాయపరమైన భయం ముస్లింల్లో వెంటాడుతోంది. ఇంతవరకు వక్ఫ్ పరిధిలో ఉన్న ఆస్తులపై హక్కులు కొత్త బిల్లువల్ల హరించబడతాయని ఆందోళన చెందుతున్నారు. మిశ్రమ స్పందనలతో కూడిన ఈ కొత్త వక్ఫ్‌బిల్లుపై కోర్టుల్లో కూడా ప్రశ్నించే పరిస్థితి ఉంది. దీనివల్ల పాలక వ్యవస్థ ప్రయోజనం నెరవేరవచ్చు కానీ అనుకున్న దానికన్నా ఎక్కువగా వివాదాలను పరిష్కరించాల్సిన అగత్యం ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది



సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలను మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినతర్యం, కోవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి.సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000–19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి.అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ ([illegible]) ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కోవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది.వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ- కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 –25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గదల సమష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద–స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

# గతం మరచి.. నేతల 'భూ'చిందులు



ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి. ప్రజలే ఎన్నుకునే రాజకీయ పార్టీలు అధికారంలో తాముండే ఐదు సంవత్సరాలు ఆ భూములు తమ సొంతం అని భావిస్తే పప్పులో కాలేసినట్లే. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం భూముల వివాదం సుప్రీం కోర్టు కల్పించుకొని ఆగ్రహించిన కారణంగా తాత్కాలికంగా వాయిదాపడింది. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వానికి సంబంధించిన భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించదాన్ని లేదా ప్రయత్నించిన పద్ధతిని సుప్రీం కోర్టు ఆక్షేపించింది. ఈ నెల 16 వరకు కేసు వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాదన వినిపించవలసి ఉంది. అయినా విశ్వవిద్యాలయాలకు ఇచ్చిన భూములను ప్రభుత్వాలు తిరిగి తీసుకుని వేరేవాళ్లకు ఇవ్వడం, అక్రమంగా కబ్జాలకు గురికావడం ఇవాళ తెలంగాణలో కొత్తగా జరుగుతున్న వ్యవహారం ఏమీ కాదు. గతంలో ఉస్మానియా యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీ భూములకు ఇలా రెక్కలు వచ్చిన విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు హెచ్ సియు భూమి విషయంలో విచారణ చేస్తున్న సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో ముగ్గురు మంత్రులతో ఒక కమిటీ వేసింది. ఈ కమిటీలోని ఇద్దరు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మల్లు భట్టి విక్రమార్క ఇదే విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు. భూమిని స్వాధీనం చేసుకోవాలనుకుంటున్న ప్రభుత్వంలో ఈ పూర్వ విద్యార్థులు ఇద్దరూ భాగస్వాములుగా ఉంటే ప్రస్తుత విద్యార్థులు మాత్రం దానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు.'ఈ మంత్రుల కమిటీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రజా సంఘాలు తదితరులతో చర్చిస్తుందని ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొన్నాయి. ఈ పని భూముల స్వాధీన కార్యక్రమం మొదలుపెట్టడానికి ముందు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వంమీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విమర్శలు వచ్చి ఉండేవి కావు. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో భూములను స్వాధీనం చేసుకునే కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, రాజకీయపక్షాలవారూ ఉన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు ఏమీ ఉండవు. సరే, పర్యావరణవేత్తల దగ్గరికి వచ్చేసరికి కొన్ని సందర్భాలలో వీరు ప్రవర్తించే తీరు విచిత్రంగా ఉంటుంది. ఈ పర్యావరణ ఉద్యమకారులు రెండు రకాలుగా ఉంటారు అన్నారు డాక్టర్ బాలగోపాల్ ఒక సందర్భంలో. పర్యావరణాన్ని ప్రజలకోసం కాపాడాలనుకునేవారు, పర్యావరణాన్ని ప్రజలనుండి కాపాడాలనుకునేవారు ఈ రెండు రకాలు. ప్రజలకోసమే కాపాడాలనుకున్న పర్యావరణాన్ని తెలిసో తెలియకో ధ్వంసం చేసే చర్యల గురించి ప్రజలకు హితం చెప్పవలసిన అవసరం రావచ్చు, అది వేరే సంగతి కానీ, పర్యావరణాన్ని ప్రజలకోసం కాక ప్రజలనుండి కాపాడాలనుకునేవారికి ప్రజలు పట్టి న్యూసెన్స్‌గా మాత్రమే కనిపిస్తారు అంటారు డాక్టర్ బాలగోపాల్.పర్యావరణవేత్తల విషయం అలా పెడితే ఇక మూడో రకం రాజకీయ పక్షాలు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కొంత భూభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనుకుంటున్న వ్యవహారంలో తాజాగా ప్రతిపక్షంలో కూర్చున్న, దశాబ్ద కాలం అధికారం చలాయించిన భారత రాష్ట్ర సమితి గురించి మాట్లాడుకోవాలి. అలాగే ఈ వ్యవహారాన్ని ఢిల్లీ దాకా తీసుకుపోయి జాతీయ సమస్యగా సృష్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన భారతీయ జనతా పార్టీని గురించి కూడా మాట్లాడుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రాంతీయశక్తిగా భారత రాష్ట్ర సమితి తన అధికారంలో ఉండగా చేసిన పనులన్నిటినీ మర్చిపోయి మాట్లాడుతున్నది. రాజకీయ పార్టీలన్నిటికీ అలవాటేనేమో తాము అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో రకంగా వ్యవహరించడం. 2014 జూన్‌లో అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకే 2015 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించి, తాము తలపెట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు అవసరమైన నిధులు సమకూర్చుకునేందుకు ఎటువంటి వివాదాలు లేని ప్రభుత్వ భూములను రాష్ట్రమంతటా గుర్తించాలని, ఎన్ని భూములు ఉన్నాయో తమకు లెక్క చెప్పాలని ఒక ఫర్మానా జారీ చేశారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించి విలువకట్టే నివేదిక అందజేశారు. ఆ తర్వాత కాలంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1743 చోట్ల 12,500 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి రూ. 14,500 కోట్ల నిధులు సేకరించాలని ఆలోచిస్తున్నదని, అందులో హైదరాబాద్‌లోనే 363 చోట్ల 417 ఎకరాల భూమి ఉందని ఒక ప్రముఖ దినపత్రిక 2017లోనే ప్రత్యేక వార్త ప్రచురించింది.హైదరాబాద్‌లో గుర్తించిన 417 ఎకరాల భూమిలో అత్యధిక భాగం ఆ తర్వాత తాను అధికారంలో ఉన్న కాలంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్మేసింది. ఇక్కడ భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకుల్లో ఒకరు, మాజీ మంత్రి కెటి రామారావు ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూవివాదం మీద స్పందిస్తూ చేసిన వ్యాఖ్యను గుర్తు చేసుకోవాలి. ఆ భూములు ఎవరూ కొనొద్దని, కొన్నా తమ ప్రభుత్వం రాగానే దాన్ని స్వాధీనం చేసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా లేదా అనేది ఇంకో నాలుగేళ్ల తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ కెటి రామారావు గారి మాటల్ని ఆదర్శంగా తీసుకుని ఆయన పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదున్నర సంవత్సరాల కాలంలో అమ్మిన భూములను తిరిగి వాపస్ తీసుకునేందుకు ప్రయత్నం మొదలుపెడితే ఏం జరుగుతుంది? ప్రజల అవసరాల కోసం కాకుండా ఏ ప్రభుత్వం భూములు అమ్మినా సరే దాన్ని నిలువరించవలసిందే.అందుకోసం జరిగే ప్రజా ఉద్యమాలను తప్పుపట్టవలసిన అవసరం లేదు. ఎందుకంటే ప్రజలకు రాజకీయ ప్రయోజనాలో, స్వార్థ ప్రయోజనాలో ఉండవు. కానీ కొన్ని సందర్భాలలో వీరి వెనకాల రాజకీయపక్షాలు చేరి ప్రజాభిప్రాయాన్ని, ప్రజాగ్రహాన్ని తమకు అనుకూలంగా వాడుకుని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తుంటాయి. దానికిముందు హెచ్ సియు విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండడం మంచిది.ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వద్దాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూటమిగా ఏర్పడినట్టే 1999 నుంచి 2004 వరకు తమకు మిత్రపక్షంగా ఉండిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నకాలంలో ఇదే హెచ్‌సియు భూముల విషయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన వ్యవహారాన్ని బిజెపి నాయకులు కావాలనే మర్చిపోయినట్లున్నారు. తమ మిత్రుడిగా ఉండగానే ఆయన హెచ్‌సియులోని ఈ 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్మిన వ్యవహారంలో ఆ తర్వాత జరిగిన రగడ అందరికీ తెలిసిందే. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆ భూముల అమ్మకాన్ని రద్దు చేసింది. అది మరిచిపోయి, భూమి పుట్టిన తర్వాతి ఇదేదో మొదటిసారిగా ప్రస్తుతం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వమే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారని ఢిల్లీ వీధుల్లో గొంతు చించుకుంటున్న బిజెపి నాయకులు ఒకసారి చంద్రబాబు నాయుడు చేసిన నిర్వాకాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది.ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వద్దాం. 2023లో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల దురాక్రమణకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ప్రారంభించినందుకు అభినందనలు అందుకున్నారు. అలాగే మూసీ ప్రక్షాళనకు నడుంకట్టి మరింత మెప్పు పొందారు. ఇప్పుడు కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకోవాలనుకున్నప్పుడు అది ప్రజల ఆస్తి కాబట్టి దాన్ని కాపాడాలనే ఉద్దేశం ఉన్నప్పుడు ఆ కమిటీ ఏదో ముందే వేసి అన్నివర్గాలతో మాట్లాడిన తర్వాత ఈ పనికి పూనుకొని ఉంటే ఆయన ప్రతిష్ఠ మూడింతలు పెరిగి ఉండేది. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తే సరిపోదు, అలా ఉన్నామని ప్రదర్శించుకోవాల్సిన అవసరం కూడా కొన్ని సందర్భాలలో ఉంటుంది. అది మన ఏలికలు మర్చిపోతూ ఉంటారు. ఇక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూభాగం విషయానికొద్దాం. 1974లో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగాఉన్న కాలంలో ఆరు సూత్రాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన ఈ యూనివర్సిటీకి 2300కు పైగా ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో ఎక్కువ భాగం అటవీ సంపద ఉన్నది. దీన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని అభినందించాల్సిందే. వాళ్ల చదువు సాగినంత కాలమే అక్కడ ఉంటారు. ఆ తర్వాత జీవనోపాధి వెతుక్కుంటూ వెళ్లిపోతారు. వాళ్లకి అక్కడి భూముల విషయంలో స్వప్రయోజనాలు ఏవీ ఉండవు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విధంగా కాకుండా అందులోని ప్రభుత్వ భూమిని గుర్తించి అటవీ సంపదకు ఎటువంటి హాని కలగని విధంగా అందరినీ మెప్పించి ప్రజాప్రయోజనాలకు ఉపయోగిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వ భూములు అశేష ప్రజానీకపు అవసరాలకు ఉపయోగపడాలి. అంతేకాని, రాజకీయపక్షాలు అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో ఇచ్చే హామీల అమలుకోసం ప్రభుత్వ భూములను తెగనమ్మి ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి ప్రయత్నించడం ఎప్పుడూ, ఎక్కడా సమర్థనీయం కాదు.

సత్యమేవ జయతే



# అమ్మకాల్లో చేతక్ ఈవీ నయా రికార్డులు.. ఒక్క నెలలో వృద్ధి

అమ్మకాల్లో చేతక్ ఈవీ నయా రికార్డులు.. ఒక్క నెలలో వృద్ధి ఎంతంటే?
భారతదేశంలో ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మలు బాగా పెరిగాయి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఈవీ స్కూటర్ల కొనుగోలుకు ఆసక్తి చూపడంతో ఆయా స్కూటర్ల అమ్మకాలు నయా రికార్డులను సృష్టిస్తున్నాయి. అయితే అమ్మకాల్లో ఓలా కంపెనీ అగ్రగామిగా ఉన్నా కొన్ని కంపెనీలు ఇటీవల తమ మార్క్‌ను చూపిస్తున్నాయి. ముఖ్యంగా బజాజ్ చేతక్ ఈవీ స్కూటర్లు అమ్మకాల్లో మార్చిలో సరికొత్త రికార్డులను చేరుకుంది.
ేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈ-స్కూటర్‌గా నిలిచింది. మార్చి 2025లో అమ్మకాలు 34,863 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ విజయం స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ వైపు స్పష్టమైన వినియోగదారుల ధోరణిని తెలియజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో బజాజ్ ఆటో వ్యూహాత్మక విధానాన్ని అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో మార్చి 2025లో బజాజ్ ఆటో చేతక్ కోసం ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఈ ఒక్క నెలలోనే 34,863 యూనిట్లను పంపిణీ చేసింది



సగటున రోజుకు 1,124 బజాజ్ చేతక్ స్కూటర్లు దేశంలో అమ్ముడయ్యాయి. ఈ అత్యుత్తమ పనితీరు ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వార్షిక అమ్మకాలకు దోహదపడింది. ఇప్పటిదాకా బజాజ్ చేతక్ ఈవీ మొత్తం అమ్మకాలు 230,761 యూనిట్లను అధిగమించాయి. ఇది గత సంవత్సరం 1,06,624 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 116 శాతం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. బజాజ్ ఆటో కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో 20 శాతం మార్కెట్ వాటాను నివేదించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11 శాతం నుంచి దాదాపు రెట్టింపు అయ్యింది. ఈ పెరుగుదలకు ఈ సంవత్సరం తీసుకున్న అనేక చురుకైన చర్యలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసెంబర్ 2024లో కొత్త 35 సిరీస్‌ను ప్రవేశపెట్టడం వల్ల వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది.

టీవీఎస్
టీవీఎస్ రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుగా ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు 30,453 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 23 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో టీవీఎస్ 2,37,551 యూనిట్లను విక్రయించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో 1,83,189 యూనిట్లతో పోలిస్తే 30 శాతం పెరిగి 21 శాతం మార్కెట్ వాటాను సాధించింది.
%న్యూరాలింక్‌తో అంధులకు చూపు.. మస్క్ మ్యాజిక్ ఇదే..!
%×ఝస్త్రవ
%రూ.100కే అదిరే ప్లాన్ లాంచ్ చేసిన జియో..!
ఓలా ఎలక్ట్రిక్
ఓలా ఎలక్ట్రిక్ మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో అగ్రగామిగా ఉంది. మార్చి 2025లో ఇది 23,430 యూనిట్లను విక్రయించింది. అంటే మార్కెట్‌లో 18 శాతం వాటాను కైవసం చేసుకుంది. ఫిబ్రవరిలో నాలుగో స్థానానికి పడిపోయిన తర్వాత తిరిగి మూడో స్థానాన్ని పొందింది.

ఏథర్ ఎనర్జీమార్చి 2025లో ఏథర్ ఎనర్జీ 15,446 ఈ-స్కూటర్లను విక్రయించి 12 శాతం మార్కెట్ వాటాతో 4వ స్థానంలో నిలిచింది. ఈ కంపెనీ మొత్తం 1,30,913 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం పెరుగుదల, 11.40 శాతం మార్కెట్ వాటాను సాధించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 11.50 శాతం నుంచి కొద్దిగా తగ్గింది.
హీరో మోటోకార్ప్
హీరో మోటోకార్ప్ 2025 ఆర్థిక సంవత్సరంలో 7,977 యూనిట్ల రికార్డు నెలవారీ రిటైల్ పనితీరును సాధించింది. అక్టోబర్ (7,350 యూనిట్లు), నవంబర్ 2024 (7,344 యూనిట్లు)లను అధిగమించింది. దీనితో మొత్తం 48,668 యూనిట్లకు చేరుకుంది, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 175 శాతం గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది.

## తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పోస్టులకు ఇంటర్వ్యూలు.. రాత పరీక్ష లేకుండానే నేరుగా జాబ్ కొట్టే ఛాన్స్



రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో కీలకమైన డైరెక్టర్ల నియామక ప్రక్రియలో ఎట్టకేలకు చర్యలు మొదలైనాయి. విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎన్పీడీసీఎల్/టీజీఎస్పీడీసీఎల్)ల్లో, జెన్‌కో, ట్రాన్స్‌కోలో డైరెక్టర్ పోస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు ఈ నెలలో చేపడుతున్నాయి..ాంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 9, 10 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్వ్యూకు హాజరవ్వాలని దరఖాస్తుదారులను కోరుతూ తాజాగా ప్రకటన జారీ చేసింది. నిజానికి, ఈ పోస్టుల భర్తీకి 2024 జనవరి చివరిలోనే ఉద్యోగ ప్రకటనలు జారీచేసినా.. ఇప్పటి వరకూ నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల్లో పాత డైరెక్టర్లను 2024 ఫిబ్రవరిలోనే తొలగించి కిందిస్థాయి వారికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలిచ్చి అప్పటి నుంచి నెట్టుకొస్తున్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కోలో డైరెక్టర్లుగా రిటైర్డ్ ఇంజినీర్లు ఇప్పటి వరకు కొనసాగుతున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. వీరిని 2025 మార్చి 31 నాటికి తొలగించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం వేసవి సీజన్ నడుస్తున్నందువల్ల విద్యుత్ డిమాండు నేపథ్యంలో కొత్తవారిని నియమించేదాకా వారినే కొనసాగించాలని నిర్ణయించారు. దీంతో కొత్త డైరెక్టర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించాలని నిర్ణయించారు. మొత్తం ఐదు డైరెక్టర్ పోస్టులకు 152 దరఖాస్తులు వచ్చాయి. రైల్వేశాఖ, ఎన్టీపీసీ, సింగరేణితో పాటు దేశవ్యాప్తంగా పలు విద్యుత్ కంపెనీలకు చెందిన సీనియర్, రిటైర్డ్ ఇంజినీర్లు ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యుత్ సంస్థల్లో చీఫ్ ఇంజినీరు (సీఈ)గా పనిచేస్తున్నవారు కూడా పెద్దసంఖ్యలో ఈ పోస్టులకు పోటీపడుతున్నారు. ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఏప్రిల్ 9న ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్/టీజీఎస్పీడీసీఎల్)ల్లో, ఏప్రిల్ 10న తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో), ట్రాన్స్‌కోలో డైరెక్టర్ల నియామకానికి ఇంటర్వ్యూలు జరపనున్నారు.

ముగుస్తోన్న ఏపీఆర్‌జేసీ సెట్-2025 దరఖాస్తు గడువు..
ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీఆర్‌జేసీ సెట్-2025) దరఖాస్తు గడువును పొడిగిస్తూ ఏపీఆర్ఈఐ ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంత్సరానికి ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశానికి 2025 మార్చి 31తో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పూర్తవగా ఏప్రిల్ 6 వరకు గడువు పొడిగించారు. ఈ మేరకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు 2025 ఏప్రిల్ 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది.

## డిగ్రీ విద్యార్థులకు బోలెడు శుభవార్తలు చెప్పిన ఉన్నత విద్యామండలి



తెలంగాణ విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో పాఠ్య ప్రణాళిక, పరీక్షలు, ప్రవేశాలు తదితర పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దోస్త్‌లో భాగంగా డిగ్రీలో 4 విభాగాల నుంచి మూడు సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానంపై సమావేశంలో చర్చ జరిగింది. ఆ డీటేల్స్ ఇప్పుడు తెలుసుకుందాం..
ఘఎ చీుతీుఝఱఅవఅఱ%తెలంగాణ డిగ్రీ విద్యార్థులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. వచ్చే అకడమిక్ (2025-26) నుంచి డిగ్రీ విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. డిగ్రీలో ఇప్పటివరకు సెమిస్టర్ ఎగ్జామ్స్‌కు 80 మార్కులు, ఇంటర్నల్‌కు 20 మార్కులు కేటాయించేవారు. %ఖ+జ% (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) స్వయం ప్రతిపత్తి హోదా ఉన్న కాలేజీల్లో మార్కుల కేటాయింపు 70:30గా మార్చుకునేందుకు అవకాశం ఉండేది. ఇకపై సెమిస్టర్ ఎగ్జామ్స్ 50 మార్కులకే నిర్వహించనున్నారు. మిగిలిన 50 మార్కుల్లో%శొ% ప్రాజెక్టు వర్క్/అసైన్‌మెంట్‌కు 25 మార్కులు, మిడ్‌టర్మ్ ఎగ్జామ్స్‌కు 25 మార్కులు కేటాయింపు చేయనున్నారు. అంటే కంటిన్యువస్ అసెస్‌మెంట్ ప్యాటర్న్-క్యాప్ సిస్టమ్ అమలు చేయబోతున్నారు. విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో .. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో.. సిలబస్, ఎగ్జామ్స్, ఎంట్రన్స్ వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

దోస్త్‌లో భాగంగా డిగ్రీలో 4 కేటగిరీల నుంచి 3 సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానంపై మీటింగ్‌లో సుధీర్ఘ చర్చ జరిగింది. ఈ పద్ధతి కారణంగా కొన్ని సబ్జెక్టులను అతి తక్కువ మంది, మరికొన్ని సబ్జెక్టులను అతి తక్కువ మంది ఎంపిక చేసుకుంటున్నారని లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఈ విధానాన్ని సమర్థంగా అమలు చేయడం ఇబ్బందికరంగా మారుతోందనే అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమైంది. దీంతో ఆ విధానాన్ని తొలగించి.. మార్పులు చేయాలని నిర్ణయించారు. %ఖ+జ% స్వయంప్రతిపత్తి కాలేజీల్లో బకెట్ విధానం అమలు, పర్యవేక్షణకు విధి విధానాలు త్వరలో రూపొందించనున్నారు.

ఇక డిగ్రీలోని 6 సెమిస్టర్ల షెడ్యూల్స్ ఫైనల్ చేశారు. ఫస్ట్ సెమిస్టర్ క్లాసెస్ జూన్ 16వ తేదీ నుంచి, పరీక్షలు నవంబరు 6వ తేదీ నుంచి మొదలవుతాయి. 3, 5 సెమిస్టర్ల క్లాసెస్ జూన్ 2 నుంచి, రెండు, 4, 6 సెస్టర్ల క్లాసెస్ నవంబరు 20 నుంచి స్టార్టవుతాయి.

సమావేశంలో తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు
౨ లెక్చరర్స్ డిజిటల్ వేదికల ద్వారా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు(ఎఫ్‌డీపీ) నిర్వహిస్తారు. టీశాట్‌తో అగ్రిమెంట్ కుదుర్చుకొని ట్రైనింగ్ ఇస్తారు.

౨ వచ్చే విద్యా సంవత్సరం నుంచి 20 శాతం మార్పులతో డిగ్రీలో కొత్త పాఠ్యాంశాలు చేర్చబోతున్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్ తదితర భవిష్యత్తు డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధన్యత ఉండబోతుంది.

౨ అన్ని యూనివవర్సిటీలలో ఉమ్మడి విద్యా ప్రణాళికను అమలు ఉంటుంది. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ ఏటా ఏప్రిల్ 30కి పూర్తిచేస్తారు. దీంతో వివిధ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిర్వహణకు ఇబ్బంది ఉండదు.
%-%డిగ్రీలో కోర్సుల కన్వర్షన్ చేసుకోవాలంటే ఈ సంవత్సరం అవకాశం ఇస్తారు.

౨ తెలంగాణలోని వివిధ వర్సిటీలలో సంప్రదాయ పీజీ సీట్ల భర్తీకి నిర్వహించే సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను మళ్లీ ఉస్మానియా విశ్వవిద్యాలయంకు అప్పగిస్తారు.
మరిన్ని తెలంగాణ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# : మైనర్లకు వాహనం ఇస్తే ఇక అంతే..

# హైదరాబాద్‌లో అమల్లోకి నూతన ట్రాఫిక్



పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో కొంత వరకు మైనర్లు వాహనాలను నడపడం వల్ల జరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మైనర్లకు వాహనాలు ఇచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీన్ని అరికట్టేందుకు హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు తీసుకున్నారు. ఇప్పటిదాకా అమల్లో ట్రాఫిక్ నిబంధనలు మార్చి కొన్ని కీలక సవరణలు చేశారు.

%ఠతీఝటటఱఎ =బశ్రీవం%: మైనర్లకు వాహనం ఇస్తే ఇక అంతే.. హైదరాబాద్‌లో అమల్లోకి నూతన ట్రాఫిక్ నియమాలు
తీ 05, 2025 ఎ 3:00ూవీ
%హైదరాబాద్ నగర రోడ్లపై మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ అంతటా ఈ

ప్రమాదకరమైన పద్ధతిని అరికట్టడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు శనివారం నుంచి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ డ్రైవ్ సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన రిజిస్ట్రేషన్ రద్దుతో సహా ఉల్లంఘనదారులపై అవసరమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటారు. మోటారు వాహనాల చట్టం, 1988 ప్రకారం తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడాన్ని నిషేధించారు. మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే వాహన యజమాని, సాధారణంగా తల్లిదండ్రులు లేదా నమోదిత యజమాని కూడా జవాబుదారీగా ఉండాల్సి ఉంటుంది. అలాగే వారు పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.
వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే 1988 ఎంవీ చట్టంలోని సెక్షన్ 199ఏ ప్రకారం బాల నేరస్థులకు జరిమానా, జైలు శిక్ష విధిస్తారు. అలాగే వాహన రిజిస్ట్రేషన్ 12 నెలల పాటు రద్దు చేస్తామని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ఇది కాకుండా బాల నేరస్థుడికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు లెర్నర్స్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హత ఉండదని తెలిపారు.
జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్), డి జోయెల్ డేవిస్ తల్లిదండ్రులు, సంరక్షకులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు నడపేందుకు ఇవ్వద్దని అభ్యర్థించారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా చట్టాలను ఉల్లంఘించేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ఏపీకి కేంద్రం గుడ్‌న్యూస్.. త్వరలోనే రానున్న 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు!





కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ మరో కానుక ప్రకటించింది. త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందించేందుకు ఆమోదం తెలిపింది. పీఎం-ఇ-బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర సర్కార్ ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది.
ఏపీకి కేంద్రం గుడ్‌న్యూస్.. త్వరలోనే రానున్న 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు!
%జుశ్రీవచ్షితీఱఎ దీబంవం ఎశీ ూజూ
ఖీశీశ్రీశ్రీశీష బం
స్త్రశీశీస్త్రశ్రీవ-అవషం-ఱఎశీఅ
దీుశ్రీఝతీఝయబ +శీబఎ

దీుశ్రీఝతీఝయబ +శీబఎ ఎ ఖజూఎఖ్షవఎ శీఅ:ూజూతీ 05, 2025 ఎ 5:25ూవీ
%కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ మరో కానుక ప్రకటించింది. త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందించేందుకు ఆమోదం తెలిపింది. పీఎం-ఇ-బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర సర్కార్ ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది. వివిధ రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా వీటిని నడపనున్నారు. ఈ పథకాన్ని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ పర్యవేక్షిస్తుంది. ఆందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 11 ప్రధాన నగరాలు ఈ పథకానికి అర్హత సాధించాయి. ఈ 11 నగరాల్లో మొత్తం 1,050

ఎలక్ట్రిక్ బస్సులను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. పూణేకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ టెండర్ దక్కించుకుంది.

తొలి దశలో వస్తున్న 750 బస్సుల్లో 100 బస్సులు విశాఖపట్నంకు మంజూరు కాగా అందులో 50 సింహపురి డిపోకు, 50 గాజువాక డిపోకు కేటాయించారు. విజయవాడకు మరో 100 బస్సులు కేటాయించారు. గుంటూరుకు 100 బస్సులు, నెల్లూరుకు 100, కర్నూలుకు 50 బస్సులు వస్తున్నాయి. ఇక కాకినాడ, రాజమండ్రి, కడప, అనంతపురం డిపోలకు 50 బస్సుల చొప్పున మంజూరయ్యాయి. తిరుపతి, మంగళగిరి డిపోలకు చెరో 50 బస్సుల కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లను ఆయా డిపోల్లోనే ఏర్పాటు చేయనున్నారు.

ఈ బస్సుల్లో రెండు కేటగిరీలున్నాయి. ఒకటి 12 మీటర్ల పొడవు, మరొకటి 9 మీటర్ల పొడవు కలిగి ఉన్నాయి. వీటిలో 9 మీటర్ల పొడవు ఉన్న బస్సులకు కిలోమీటర్‌కు 62.17 రూపాయల చొప్పున సదరు కాంట్రాక్టర్‌కు ఆర్టీసీ చెల్లిస్తుంది. ఇక 12 మీటర్ల పొడవు ఉన్న బస్సుకు కిలోమీటర్‌కు 72.55 రూపాయల చొప్పున ఆర్టీసీ చెల్లిస్తుంది. కొత్త బస్సులు రానున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బంది నియామకం పైనా ఏపీఎస్ఆర్టీసీ దృష్టి సారించింది. డిపోల్లో అవసరమైన వారి నియామకం ఏ ప్రాతిపదికన చేయాలనే విషయమై త్వరలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, దశలవారీగా కేంద్రం నుంచి మరిన్ని వాహనాలు రానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని డిపోలనూ సిద్ధం చేయాలని ఆర్టీసీ భావిస్తోంది. ఇకపై సంస్థలో డీజిల్, సీఎన్‌జీ వాహనాల కొనుగోలు నిలిపివేసి, అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలనే ప్రవేశపెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు దశలవారీగా అన్ని బస్సులనూ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని నిర్ణయించిదంది ఏపీఎస్ఆర్టీసీ.

# మిడిసిపడుతున్న పసిడి.. 25 ఏళ్లుగా రాబడిలో కింగ్..!

బంగారం అనేది ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించే నమ్మకమైన పెట్టుబడి సాధనం. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరిగిన అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. అయితే జెరోధా సీఈఓ నితిన్ కామత్ ఇటీవల ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 25 ఏళ్లుగా రాబడిలో కింగ్ మేకర్‌గా బంగారం ఉందని పేర్కొన్నారు.
రాతీఱఅబ ఎ ఖజూఎఖ్షవఎ శీఅ:ూజూతీ 05, 2025 ఎ 2:30ూవీ
%జెరోధా సీఈఓ నితిన్ కామత్ ఇటీవల మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో బంగారం 2000 సంవత్సరం నుంచి నిఫ్టీ 50 కంటే మెరుగైన రాబడిని సాధించిందని హైలైట్ చేశారు. ముఖ్యంగా గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్‌కు సంబంధించిన పెరుగుతున్న ప్రాముఖ్యతను కూడా పేర్కొన్నారు. ముఖ్యంగా సావరిన్ గోల్డ్ బాండ్ల జారీని నిలిపివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తర్వాత భారతీయ పెట్టుబడిదారులు విలువైన లోహాన్ని పొందేందుకు గోల్డ్ ఈటీఎఫ్‌లు ఉత్తమ మార్గం ఆయన పేర్కొన్నారు. బంగారం ధరల్లో తాజా పెరుగుదల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టిన వారు పండుగ చేసుకుంటున్నారు. మార్కెట్‌లు పాటు ప్రపంచ అనిశ్చితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నందున చాలా మంది పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు.

అయితే భారతదేశంలో ఏళ్లుగా ప్రజలు ఆభరణాల కోసం భౌతిక బంగారాన్ని కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు. అయితే ఆభరణం తయారీ సమయంలో తరుగు, మజూరీ వంటి చార్జీల వల్ల బంగారం ధర మరింత ఎక్కువవుతుంది. ఈ నేపథ్యంలో పెట్టుబడితో పాటు ఆర్థిక రక్షణ కోసం డిజిటల్ గోల్డ్‌పై పెట్టుబడి పెడితే మంచి రాబడి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



ముఖ్యంగా ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్‌ల జారీని నిలిపివేసిన నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల గురించి కచ్చితంగా తెలుసుకోవాలని చెబుతున్నారు.

బంగారాన్ని చాలా కాలంగా సురక్షితమైన ఆస్తిగా పరిగణిస్తున్నారు.

ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితి సమయంలో పోర్ట్‌ఫోలియో వైవిధ్యాన్ని అందిస్తుంది. దాని ధరల కదలికలు అనూహ్యంగా ఉన్నప్పటికీ, బంగారం సంవత్సరాలుగా భారతీయ పెట్టుబడిదారులు కొనుగోలు ఆసక్తి చూపుతున్నారని కామత్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నేడు ఛత్తీస్ ఘడ్ లో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన



సత్యమేవ జయతే- చత్తీస్గడ్
వరుస ఎన్ కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్, దద్దరిలుతున్న వేళ..ఇవ్వాళ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బస్తర్ పర్యటనకు సిద్ధమయ్యారు .

ఛత్తీస్‌గఢ్ లో బస్తర్ రీజి యన్ లోని దంతె వాడలో అమిత్ షా పర్యటనకు సర్వం సిద్ధం అయింది. ఈరోజు దంతెవాడకు చేరుకొని, అక్కడ గల దంతేశ్వరి అమ్మవారిని అమిత్ దర్శించుకుంటారు. అనంతరం నక్సల్స్ నిరోధక ఆపరేషన్స్ లో పాల్గొంటున్న భద్రతా బలగాల కమాం డర్లతో ఆయన భేటీ కానున్నారు.

ఆపరేషన్ కగర్ ను మరింత ఉధృతం చేసేందుకు వారికి దిశా నిర్దేశం చేయనున్నా రు. అదేవిధంగా ఆపరేషన్స్ లో పాల్గొంటున్న భద్రతా బలగాలను నేరుగా కలిసి వారిలో స్థైర్యాన్ని నింపనున్నారు.

ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్ లో జరుగుతున్న ఎన్కౌంట ర్లలో పెద్ద సంఖ్యలో మావో యిస్టులు మరణిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా బస్తర్ పర్యటనప్రాధాన్యత సంతరించుకుంది.

కాగా ఆపరేషన్ కగర్ పేరుతో వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను ఏరి పారేస్తామని అమిత్ షా ప్రకటించారు. గత ఏడాది మొదలైన ఆపరేషన్ కగర్ లో ఇప్పటి వరకు భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. అలాగే భారీ సంఖ్యలో మావోయి స్టులు లొంగిపోయారు.

## చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



సత్యమేవ జయతే -జిన్నారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామమైన పుట్టగూడ సమీపంలో నల్ల చెరువు నందు చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వల కాళ్లకి తట్టుకోవడంతో 49 సం..రాల వయసు గల కంచనపల్లి ఆంజనేయులు అనే వ్యక్తి తేది 05.04.2025 నాడు మధ్య రాత్రి వేళల్లో మృతి చెందడం జరిగింది. ఇట్టి సంఘటన జరిగిన వెంటనే పోలీసుల కి సమాచారం అందడంతో అతని కుమారుడు జితేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్యమాలు

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమంలి

**-విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మహాసభలో తీర్మానాలు**

**- ఏకగ్రీవంగా నూతన ఎస్ఎఫ్ఐ జిల్లా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్**

**-ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక**



సత్యమేవ జయతే- జోగిపేట్‌విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. జోగిపేట్ లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఏడవ మహాసభల్లో జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని భవిష్యత్తులో విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై పోరాటాలు తీవ్రతం చేస్తామని అన్నారు.లి సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటి అరికట్టవలసిన ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేవని అన్నారు. ఐటిఐ పాలిటెక్నిక్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు సంగారెడ్డి ఐటిఐ హాస్టల్ భవనం శిథిలవస్తులో ఉందని అన్నారు సంగారెడ్డి హత్నూర ఐటిఐ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్స్ వార్డెన్ పోస్టులను సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో సౌకర్యాల సరిగా లేక విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో ప్రతినెల వైద్య పరీక్షలు విద్యార్థులకు నిర్వహించాలని డాక్టర్ల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అనేక విద్యాసంస్థలలో తాగునీళ్లు బాత్రూంలు వంటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు చదువులు మానేసి పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఈ సమస్యతో సుమారు 17వేల మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు రాయలేకపోయారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
%ళ7:09ూవీ, 4/6/2025ర ం91 93981 91920: జుఅఎ

# చెన్నైలో చెన్నైపై ఢిల్లీ విజయం









ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు ధమాకా కొనసాగుతున్నది. గత సీజన్లకు భిన్నంగా నిలకడ ప్రదర్శిస్తూ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతున్నది. చెన్నై సూపర్‌కింగ్స్‌ను వారి సొంత ఇలాఖాలో మట్టికరిపించిన ఢిల్లీ హ్యాట్రిక్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. తద్వారా 15 ఏండ్ల తర్వాత చెన్నైలో చెన్నైని ఢిల్లీ ఓడించి తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకుంది. కేఎల్ రాహుల్, ఇషాన్ పోరెల్ విజృంభణతో పోరాడే స్కోరు అందుకున్న ఢిల్లీ..చెన్నైని కట్టడి చేయడంలో సఫలమైంది. భారీ ఆశల మధ్య బరిలోకి దిగిన ధోనీ..మరోమారు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు.చెన్నై: ఢిల్లీ క్యాపిటల్స్ సుదీర్ఘ కల సాకారమైంది. ఏండ్లుగా కొరకరాని కొయ్యగా మారిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఎట్టకేలకు ఢిల్లీ చెక్ పెట్టింది. శనివారం చెపాక్‌లో జరిగిన పోరులో ఢిల్లీ 25 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. 2010 తర్వాత చెపాక్‌లో చెన్నైపై ఢిల్లీకి ఇదే తొలి విజయం కావడం విశేషం. తొలుత కేఎల్ రాహుల్(51 బంతుల్లో 77, 6ఫోర్లు, 3సిక్స్‌లు) సాధికారిక ఇన్నింగ్స్‌కు తోడు ఇషాన్ పోరెల్(33) ఇన్నింగ్స్‌తో ఢిల్లీ 20 ఓవర్లలో 183/6 స్కోరు చేసింది. ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనకు దిగిన చెన్నై 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. టాపార్డర్ ఘోరంగా విఫలం కాగా, విజయ్ శంకర్(54 బంతుల్లో 69 నాటౌట్, 5ఫోర్లు, సిక్స్) అజేయ అర్ధసెంచరీతో పోరాడినా లాభం లేకపోయింది. ఆఖర్లో ధోనీ(26 బంతుల్లో 30 నాటౌట్, ఫోర్, సిక్స్) మెరుపులు మెరిపించడంలో విఫలమయ్యాడు. విప్రాజ్ నిగమ్(2/27) రెండు వికెట్లు తీశాడు. రాహుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన ఢిల్లీ అజేయంగా దూసుకెళుతున్నది.

రాహుల్ రాణించగా:

ఢిల్లీకి ఆదిలోనే ఓపెనర్ జేక్ ఫ్రేజర్(0) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఖలీల్ అహ్మద్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ ఆఖరి బంతికి ఫ్రేజర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత ఇన్నింగ్స్ బాధ్యతను రాహుల్, పోరెల్ పంచుకున్నారు. మంచి ఫామ్‌మీదున్న రాహుల్..చెన్నై బౌలింగ్ దీటుగా తిప్పికొడుతూ అద్భుతమైన షాట్లతో అలరించాడు. ఇన్నింగ్స్ గాడిలో పడుతుందన్న తరుణంలో పోరెల్‌ను జడేజా ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 54 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆఖర్లో స్టబ్స్(12 బంతుల్లో 24 నాటౌట్, 2ఫోర్లు, సిక్స్) విజృంభణతో ఢిల్లీ మెరుగైన స్కోరు అందుకుంది.

చెన్నై పడుతూ లేస్తూ:

లక్ష్యఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. టాప్-3 బ్యాటర్లు రవీంద్ర(3), కాన్వే(13), కెప్టెన్ రుతురాజ్(5) ఘోరంగా విఫలమయ్యారు. దీంతో 41 పరుగులకే చెన్నై 3 కీలక వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో శంక ర్ ఒంటరిపోరాటం చేసినా లాభం లేకపోయిం ది. ధోనీ మెరుపులు మెరిపించలేకపోయాడు.

చెన్నై సూపర్‌కింగ్స్ దిగ్గజ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ తల్లిదండ్రులు తొలిసారి ఐపీఎల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. శనివారం ఢిల్లీతో చెపాక్‌లో జరిగిన పోరుకు దేవికాదేవి, పాన్‌సింగ్ హాజరయ్యారు. వీరితో పాటు ధోనీ భార్య సాక్షి, కూతురు జివా కూడా స్టాండ్స్‌లో కనిపించారు. తల్లిదండ్రులు మ్యాచ్‌కు రావడంపై ధోనీ రిటైర్మెంట్‌పై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఐపీఎల్‌కు ఇక వీడ్కోలు పలికేందుకు ధోనీ సిద్ధమయ్యాడంటూ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు:

ఢిల్లీ: 20 ఓవర్లలో 183/6(రాహుల్ 77, పోరెల్ 33, ఖలీల్ 2/25, జడేజా 1/19),

చెన్నై: 20 ఓవర్లలో 158/5(శంకర్ 69 నాటౌట్, ధోనీ 30 నాటౌట్, నిగామ్ 2/27, స్టార్క్ 1/27)






## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| బెంగళూరు | 3 | 2 | 1 | 4 | 1.14 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 | 0.80 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 4 | 1 | 3 | 2 | 0.10 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 4 | 1 | 3 | 2 | -1.61 |

నోట్: జ- జట్లు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

సత్యమేవ జయతే



# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్‌ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యాపర్ థ్కైరాయిడిజం అన్ని రకాల హైపర్



థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యాపోథ్కైరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హాషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళ మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంధిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ఎమ్శ్రీష్ట్రఎ ాఅఋఎ౧%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చుట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.